ఆంధ్ర పత్రిక దినపత్రిక
చందా రేటు
విడి పత్రిక — 0—18 పైసలు
(ఆదివారంనాడు వెలువడు పత్రికతోడా 18 పైసలే)

| | ఏజంటు ద్వారా | పోస్టు ద్వారా |
|---|---|---|
| సంవత్సరమునకు — | రు. 62—80 | 70—00 |
| ఆరు మాసములకు— | రు. 31—40 | 35—00 |
| మూడు మాసములకు— | రు. 16—20 | 18—00 |
| 1 మాసమునకు — | రు. 5—40 | — |

ఉదయం ...
విజయవాడ
సోమవారం
8-4-74
THE ANDHRA PATRIKA
Regd. H/VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 7
పుటలు : 4
వెల : 18 పైసలు




## తీరికచిక్కని ప్రధాని పని

హైదరాబాదు, ఏప్రిల్ 7: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి ఉదయం గాంధిభవన్‌లో కాంగ్రెస్‌వాదుల సభలో ప్రసంగం ప్రారంభిస్తూ వుండగా, ప్రేక్షకులలో ఒకరు లేచి తాము కొన్ని ప్రతిపాదనలు చేయాలనుకున్నట్లు చెప్పారు.

దీనికి శ్రీమతి గాంధి సమాధానమిస్తూ, ముందుగా అడిగి వుంటే సభలో కాని, విడిగా గాని అవకాశమిచ్చి వుండేవారన్నారు. తాని ప్పుడే విజయవాడకు బయలుదేరుతున్నందున ప్రస్తుతానికి వ్యవధి లేదని, నేటి అర్ధరాత్రికి తాను ఢిల్లీ చేరి మరి మూడు నాలుగు గంటలు పని చూచుకున్న తర్వాత గాని నిద్రపోవడం జరగదని కూడా వివరించారు.

### అరగంట ముందుగా ప్రధాని ఢిల్లీ ప్రయాణం

హైదరాబాదు, ఏప్రిల్ 7 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, అనుకున్నదానికంటె అరగంట ముందుగా ఢిల్లీకి బయలుదేరి వెడుతున్నారు.

ఆదిలో అనుకున్నప్రకారం ఆమె ఇక్కడ నుంచి 8.45 గం.లకు ఢిల్లీకి బయలుదేర వలసివుంది. కాని ఇప్పుడు 8.15 గం.లకే బయలుదేరుతున్నారు.

హైదరాబాదులో కార్యక్రమాలను ప్రధాని అరగంట ముందుగా పూర్తిచేయగలిగారు.

# ప్రతిపక్షాల ప్రజాస్వామ్య విరుద్ధ ప్రవర్తన: ప్రధాని నిశిత విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 7 : కేంద్రంలోను, రాష్ట్రాలలోను ప్రభుత్వాలను కేవలం బలహీన పరచడానికి మాత్రమే చేతులు కలుపుతున్న వివిధ ప్రతిపక్షాలను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిచ్చట నిశితంగా విమర్శించారు.

బీబీనగర్—నడికూడి రైలు మార్గానికి ఇక్కడికి 40 కిలోమీటర్లు దూరంలోని బీబీనగర్ శంకుస్థాపన చేసిన తర్వాత ప్రధాని ప్రసంగిస్తూ దేశం నేడు పెక్కు క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో అన్ని రకాల ప్రతిపక్షాలు చేతులు కలిపాయన్నారు. వీరంతా ఇలా ఎందుకు చేస్తున్నట్లు అంటూ కేంద్రంలోని, రాష్ట్రాలలోని ప్రభుత్వాలను బలహీన పరచడానికి మాత్రమేనన్నారు.

ప్రధాని ముందుగా హిందీలోను, తర్వాత ఇంగ్లీషులోను ప్రసంగించారు.

ప్రజాస్వామ్య పద్ధతి ద్వారా అధికారానికి రాలేని ప్రతిపక్షాలు తరితరా పద్ధతుల ద్వారా అధికారం చేపట్టాలని చూస్తున్నవని, వేర వర్గాలు కాంగ్రెసు వోటులచేత గెలిపించాయని, ఈ ప్రతిపక్ష శక్తులు దీనిని ప్రతిఘటించదలుస్తున్నవని, దీనివల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బలహీన పడగలవని అంటూ ఇలా అన్నారు:—

"బలహీనమైన ప్రభుత్వం ఏ సమస్యనూ పరిష్కరించలేదు. బంగ్లాదేశ్ వ్యవహార సమయంలో దేశంలో బలహీన ప్రభుత్వం ఉంటే ఆ సమస్య పరిష్కారమయ్యేదికాదు"

రైల్వేలలో సమ్మె వల్ల ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతున్నదని, కర్మాగారాలకు బొగ్గు సరఫరా కాకపోతే ఉక్కు తయారు కాదని, రైతులకు ఎరువులు అందక వ్యవసాయోత్పత్తి కుంటు పడుతుందని, వీటి పర్యవసానంగా సామాన్య ప్రజలపరిత తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారని కూడా శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఆందోళన వెలిబుచ్చారు.

ఆందోళనం వల్ల దేశంలో ఉత్పత్తి దెబ్బతినిపోవడమే కాక, కొత్తవారికి ఉద్యోగావకాశాలు మృగ్యం కాగలవని హెచ్చరించారు.

దేశంలోని ప్రస్తుత క్లిష్ట ఆర్థిక స్థితిని అధిగమించి, ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసి, సామ్యవాద స్థాపనకు, ఆర్థిక వ్యత్యాసాలు తొలగించడానికి తమ ప్రభుత్వం సకల చర్యలు తీసుకుంటున్నదని, దారిద్ర్య నిర్మూలనమే ధ్యేయంగా కృషి జరుగుతోందని ప్రధానమంత్రి వక్కాణించారు. ఇట్టి తరుణంలో కొన్ని ప్రతిపక్షాలు ఆందోళనలు ప్రారంభించడం విచారకరమని ఆమె అన్నారు.

ప్రజాస్వామ్య పద్ధతి ద్వారా అధికారాన్ని కైవశం చేసుకోవడంలో విఫలమైన పక్షాల మర్యాపాంతనను ఆమె విమర్శించారు. వామపక్ష తీవ్రవాదులు, సంకుచిత ప్రతీపశక్తులతోచేతులు కలపడం విడ్డూరంగా, హాస్యాస్పదంగా ఉందని కూడా చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రధానమంత్రికి స్వాగతం చెప్పారు. రైల్వే మంత్రి శ్రీ లలిత్ నారాయన్ మిశ్రా ప్రసంగించారు. కేంద్ర మంత్రులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ కొత్త రఘురామయ్య, శ్రీ జి. వెంకటస్వామి, పలువురు రాష్ట్రమంత్రులు, శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు ఈ ఉత్సవానికి హాజరైనారు.

ప్రధానమంత్రి నిర్ణీత కాలానికి 15నిముషాలుముందే బీబీనగర్ చేరుకున్నారు. హైదరాబాదు నుండి 25 వ్యాళ్లు దారిపొడవునా తోరణాలు, స్వాగతద్వారాలు ఏర్పాటు చేయబడ్డాయి. గ్రామాలవద్ద—రోడ్డు ప్రక్కన ప్రజలు చేరి ప్రధానమంత్రికి జేజేలు పలికారు. బీబీనగర్ నుండి నడికూడికి మధ్య సుమారు 150 కిలోమీటర్లు రైలుమార్గానికి రు. 13.5 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు.

ప్రధానమంత్రి తమ ప్రసంగం గంటకొనసాగిస్తూ ఇంకా ఇలా అన్నారు:

అవసరమైన చోట్లకల్లా రైలు మార్గం తీసుకు వెళ్లాలని నేను చెబుతూ వస్తున్నాను. బీబీనగర్— నడికుడి రైలు మార్గం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రజలు చిరకాలంగా వాంచిస్తున్నారు. రైల్వేలలో హెచ్చుగా సమ్మెలు, హర్తాల్‌లు జరుగుతున్నాయి. ఆసలు నాలుగేండ్లుగా, ఏ వారం కూడా ఆందోళన లేకుండా గడవలేదు. రైల్వే సిబ్బందికి డిమాండ్లు ఉన్నాయి. వాని వాటి పరిష్కారం ఏమిటి? ప్రభుత్వం తమ కోర్కెలని ప్రకటిస్తే కొన్ని నెరవేరుతాయి. కొన్ని నెరవేవు. నెరవేరిన కోర్కెలు కూడా దేశంపై భారాన్ని మోపుతాయి. దీనివల్ల కొత్త ఉద్యోగాలకు ఆటంకం ఏర్పడుతుంది.

ఆందోళనల వల్ల రైల్వేలకు చాలా నష్టం వాటిల్లింది. ఈ స్థితిలో కొత్త కార్యక్రమం చేపట్టలేడనుకున్నారు. కాని ఆంధ్రప్రదేశ్ అవసరాలను చూచి, దేశంలో సమానమైన అభివృద్ధి జరగాలనే దృష్టితో ఈ నిర్ణయం చేపట్టారు. దీనివల్ల ఈప్రాంతపు అభివృద్ధి చెందుతుంది. రైల్వేలు, రోడ్లు విద్యుత్‌శక్తి పనులికఅవసరాలు. ఇవి ఉంటే స్వయంపోషణ వికాసం సాధించగలుగుతాయి.

శ్రీమతి గాంధి ఇంకా ఇలా చెప్పారు:

దారిద్ర్య నిర్మూలన, ఆర్థిక, సాంఘిక తారతమ్యాలు తగ్గించటం ప్రభుత్వధ్యేయం. ప్రజలలో జాగరూకత, ఎంతో మమ్మకాలు వల్ల దేశానికి చాలా హాని కలిగింది. వీటిని నివారించి సమసమాజ స్థాపనకు, బలియమైన జాతిగా రూపొందడానికి అందరూ సహకరించాలి. గరీబీ హటావో నినాదాన్ని కొంతమంది ఎగతాళి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన నాటినుండి ఈ నినాదం ఉంది. అసలు దారిద్ర్యనిర్మూలన గరీబీ హటావో కోసం స్వాతంత్ర్య నినాదం వచ్చింది. నినాదాలు మనకు దారిని చూపిస్తాయి. అయితే వాటిని ఆచరణలో పెట్టేటప్పుడు, ఆటంకాలు కలిగించడానికి కొన్ని శక్తులు యత్నాలు చేస్తాయి. అభివృద్ధి నిరోధకులు ఇప్పుడు ఏకమైనారు. జనతకు సేవ చేయడంలో సహకరించమని వారు స్పష్టం చేశారు.

అధిక ధరలతో సజమతమయ్యే పేదప్రజల పట్ల ముఖ్యంగా గృహిణుల పట్ల నాకు సానుభూతి ఉంది. మేము ఎన్నో వాగ్దానాలు చేశాము. చాలవరకు అమలు చేశాము. కొన్నిటిలో పొరపాట్లు జరిగినా, వాటిని సరిదిద్దుకుంటాము. మీ సహకారం ఉంటే సాధ్యమవుతాయి. ఆ వైపు అడుగులు వేస్తున్నాము. గమ్యాన్ని చేరలేకున్న భయంతో

(మిగతా 2 వ పేజీలో)



రాయనపాడు వద్ద రైల్వే వ్యాగనుల మరమ్మతు ఫ్యాక్టరికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం. వేదికపై రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, ఎస్, సి. రైల్వే జనరల్ మేనేజరు శ్రీ పి: ఎస్. కవుల్ ప్రభృతులను చూడవచ్చు.

# విజయవాడలో ప్రధాని

విజయవాడ, ఏప్రిల్ 7 : 1969 సంవత్సరం తర్వాత మొదటిసారిగా నేడిక్కడకు వచ్చిన భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి ఘనమయిన స్వాగతం లభించింది.

ప్రధాని ప్రయాణం వెళ్తున్న భారత వైమానిక దళం వారి విమానం సరిగ్గా నేటి మధ్యాహ్నం 3—12 గంటలకు గన్నవరం విమానాశ్రయంలో దిగింది.

ప్రధాని ముందు అనుకున్న వేళకన్నా అరగంట ముందుగా వచ్చారు.

ప్రధాని వెంట రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, కేంద్ర మంత్రులు శ్రీ శ్రీయుతులు కాసు బ్రహ్మానందరెడ్డి, రఘు రామయ్య, ఎల్. ఎన్. మిశ్రా, పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్, ఐ. జి. శ్రీ అబ్దుల్ సలామ్‌ఖాన్, ప్రధాని సచివాలయ సిబ్బంది వచ్చారు.

ప్రధానమంత్రికి రాష్ట్రవిద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు, రోడ్డు, భవనాల మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు, కృష్ణా జిల్లాకలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. కోటేశ్వరరావు, డి. ఐ. జి. శ్రీ ఖాన్ ప్రభృతులు స్వాగతమిచ్చారు. ఆ తర్వాత విమానాశ్రయంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడిన షామియానాలో వేచియున్న పార్లమెంటు సభ్యులను, శాసన సభ్యులను పురప్రముఖులను, ఉన్నతాధికారులను, పత్రికా ప్రతినిధులను, ప్రధానికి పరిచయం చేశారు. ప్రధాని ఆ తరువాత టాపులేని జీపులో నిలబడి విమానాశ్రయం వద్ద గుమికూడిన స్త్రీలకు, పురుషులకు అభివాదం చేశారు. స్త్రీలకు, బాలికలకు పూలదండలు, పుష్పగుచ్చాలు అందజేశారు. ప్రధాని విమానం మెట్ల దగ్గర కనబడినప్పుడే ప్రజలు హర్షధ్వానాలు చేశారు. ప్రజల అభివాదాన్ని ప్రధాని ముకుళితహస్తాలతో చిరునవ్వులో స్వీకరించి ప్రత్యభివాదం చేశారు.

విమానాశ్రయం నుంచి టాపు లేని కారులో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెంట రాగా ప్రధాని విజయవాడ చేరుకొన్నారు. విమానాశ్రయం వెలుపల బేకన్ ఫ్యాక్టరీవద్ద మార్క్సిస్టు పార్టీ ప్రదర్శకులు కొన్ని వేల సంఖ్యలో గుమికూడి ఎర్రజెండాలను పూపుతూ అధిక ధరలకు నిరసనగా నినాదాలు చేశారు. ప్రధాని ఆ ప్రదర్శకులకు చిరునవ్వులో అభివాదం చేశారు.

ప్రధాని విమానం రావడానికి కొద్ది సేపటికి ముందుగా ప్రత్యేక విమానంలో రాష్ట్రమంత్రులు శ్రీమండలివెంకటకృష్ణారావు, శ్రీ రాజారాం, శ్రీ భట్టం శ్రీరామమూర్తి చొక్కారావు, పి.సి.సి. అధ్యక్షులు శ్రీ వెంకట నారాయణ ప్రభృతులు ఇక్కడకు చేరుకొన్నారు. ఆ విమానం దిగుతున్నప్పుడే గన్నవరం నుంచి మార్క్సిస్టుల పూరేగింపు బయల్దేరింది. విమానాన్ని చూసి ప్రధాని విమానమే వచ్చిందనుకొని ప్రదర్శకులు పరుగులు తీసుకొని రావడం కన్పించింది. ప్రధానికి కేసరపల్లి నిడమానూరు, ఎనికేపాడు, ప్రసాదంపాడు, రామవరప్పాడులవద్ద స్త్రీ పురుషులు స్వాగతమిచ్చారు. రింగు రోడ్డులో ఏలూరు రోడ్డు, రింగురోడ్డు కూడలి వద్ద మొదలుకొని ఆటు విద్యాధరపురం వరకు స్త్రీలు పురుషులు కొన్ని వేల సంఖ్యలో రోడ్డుప్రక్కన బారులుతీరి నిలబడి దారుల మీద నిలుచుని భారత ప్రధానిని సందర్శించారు.

మేరీస్ స్టెల్లా కళాశాల వద్ద విద్యార్థినులు ప్రధానికి స్వాగతం చెప్పి పూలమాలలు సమర్పించారు. ఆ విధంగానే రేడియో స్టేషన్ వద్ద మాంటిస్సోరి విద్యాసంస్థ విద్యార్థినులు బిషప్ అజరయ్య పాఠశాల విద్యార్థినులు ప్రధా

(మిగతా 2 వ పేజీలో)

# ప్రతిభనుబట్టి ఉద్యోగాలు: ప్రధాని వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 7 : దేశంలో సాధారణ పరిపాలకులకు, నిపుణులకు పర్యాటేలగా చెలరేగుతున్న వివాదాన్ని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ ఖండిస్తూ, ఉద్యోగాలనుబట్టి అర్హులను నియమించక తప్పదని స్పష్టీకరించారు.

రాజధానికి పదిహేను కిలోమీటర్ల దూరంలో చెర్లపల్లిలో నేటి ఉదయం ఏడుకోట్ల రూపాయల హిందూస్థాన్ కేబుల్ కర్మాగారానికి లాంచనప్రాయంగా ప్రారంభోత్సవంచేస్తూ, సాధారణ పరిపాలనా రంగానికి చెందిన హిందూస్థాన్ కేబుల్స్ మేనేజింగ్ డైరెక్టర్, లూప్ నారాయణపూర్‌లో ఉన్న కేబుల్స్‌కర్మాగారం లాభాలు సంపాదించినట్లుగా విజయవంతంగా పని చేసిందంటే ప్రతిభనుబట్టి ఉద్యోగాలు ఇవ్వాలనే తమ వాదన సరైనదిగా రుజువు అవుతున్నదని ఆమె చెప్పారు.

ప్రభుత్వ రంగం పరిశ్రమలు సక్రమంగా నిర్వహించబడటంలేదనే విమర్శను ఆమె ప్రస్తావిస్తూ, ఇది దురభిప్రాయం మాత్రమేనని ప్రధానమంత్రి అన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు సమర్థవంతంగా పని చేయడం కోసం దేశంలో పెద్ద ఎత్తున కృషి జరుగుతున్నదని, భారీ నష్టాలు వచ్చే పరిశ్రమలలో నష్టాలు చాలవరకు తగ్గిపోతుండగా, సుమారుగా సమస్థం వస్తూవున్న పరిశ్రమలలాభాలు సంపాదిస్తున్నవని ఆమె అన్నారు. నష్టాలు వచ్చినా కాలక్రమేణా అవి ఒక దారిలో పడగలవని కూడా ఆమె చెప్పారు.

భారతదేశం అంతా అల్లకల్లోల స్థితిలో చిక్కుకుని ఉన్నదనే రూపాన్ని చిత్రిస్తున్న కొన్ని విదేశాలను శ్రీమతి గాంధి తీవ్రంగా గర్హించారు. ఇందుకోసం కొంత కాలంగా కొన్ని ఒక ప్రత్యేకమైన యత్నం కొనసాగిస్తున్నదిగాని, తాను దేశమంతా తిరుగుతున్నప్పుడు సమ్మెలోలేకపోర్ట్లో జరిగే ఇక్కడో, అక్కడో తప్ప కల్లోలం అనేది ఎక్కడా భారతదేశంలో లేదని ఆమె తెలియచేశారు. చాలా పెద్దదేశమైన ఈ దేశంలో ఎక్కడో ఒకచోట ఏదైనా కొంత అశాంతిఉండటం అసహజమేమి కాదని, ఆమె చెప్పారు. పొరుగుదేశాల దేశాల దురాక్రమణ యత్నాలు, భారీఎత్తున కరువు కాటకాలు వచ్చినప్పటికి, ధైర్యంగా వాటిని అధిగమించి, వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో భారతదేశం గణనీయమైన పురోభివృద్ధిని సాధించిన విషయం ప్రజలు మరువరాదని ప్రధానమంత్రి చెప్పారు.

"ప్రజాస్వామిక పరిపాలనా విధానంలో, చాలా శాంతియుతంగా మనం జీవిస్తూ పురోగమిస్తున్నాము. ఆలాగని అంతా సంతృప్తికరంగా ఉన్నట్లు నేను చెప్పడంలేదు. తప్పులు జరుగుతూ ఉంటాయి. కాని పిరైనంత మటుకు వాటిని అడ్డుకుంటూ పోవాలి. అనుభవం వలన సరిదిద్దుకుపోతూ ఉండవచ్చు. ఆ విధంగానే మనం ముందుకు పోతూ ఉన్నాము. ఇప్పుడు కొనసాగుతున్న పారిశ్రామికాభివృద్ధిలో ప్రజల వైఖరులలో కూడా మార్పులు వస్తాయనీ, వారు మరింత హేతుబద్ధంగా ఆలోచిస్తారని నా విశ్వాసం" అని శ్రీమతిగాంధి అన్నారు.

చాలా కాలం తరువాత తాను హైదరాబాద్‌కు వచ్చానని, ఇక్కడ జరుగుతున్న బృహత్తర మైన అభివృద్ధిని చూచి తనకు సంభ్రమాశ్చర్యాలు కల్గినవని ఆమె చెప్పారు. ఎన్నో కొత్త పరిశ్రమలతో హైదరాబాద్ కూడా దేశంలో ఒక పెద్ద పారిశ్రామిక కేంద్రంగా రూపులు దిద్దుకుంటుండడం ఎంతో సంతోషంగా ఉన్నదని ఆమె పేర్కొన్నారు.

రూప్ నారాయణపూర్ కర్మాగారం, హైదరాబాద్ కర్మాగారం వేరువేరు కర్మాగారాలుగా పరిగణింపబడుతాయని, రెండింటికి లంకె పెట్టరాదని అంతకు ముందు కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖామంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చేసిన సూచనను ఆమె ప్రస్తా

మిగతా 2 వ పేజీలో

## రాష్ట్రానికి కేంద్ర సహాయం : శ్రీ పాపిరెడ్డి విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 7: అరు సూత్రాల పథకంపై ప్రత్యేక రాష్ట్రవాదులతో సహా లోపల సందర్భంలో మారు కోట్ల రూపాయలతో హైదరాబాదులో కేంద్ర విశ్వవిద్యాలయ స్థాపనకు లోటు బడిన సహాయంగా రు. 200 కోట్లు ఇవ్వగలరని వాగ్దానం జరిగినట్లు ఆంధ్ర ప్రజలకు తెలియవచ్చిందని, కాని ప్రధాని ఆంధ్ర పర్యటనలో నూరుకోట్ల సహాయాన్ని మాత్రమే ప్రకటించగలరన్న వార్తలు వస్తున్నందుకు పార్లమెంటు సభ్యులు శ్రీ బెజవాడ పాపిరెడ్డి నేడొక ప్రకటనలో హర్షం తెలియజేశారు.

వెనకబడిన ప్రాంతాలలో అభివృద్ధికి అనువైన హంగులు సమకూర్చడానికి మూడు ప్రాంతీయ సంఘాలు ఏర్పాటు చేశారని, ఇక ఇంతకు ముందు కేంద్ర నాయకత్వం వాగ్దానం చేసిన రు. 200 కోట్లు ఆర్థిక సహాయానికి ఇక సమకూర్చవలసి వున్నదని కూడా ఆయన ఈ ప్రకటనలో వివరించారు.




## జై ఆంధ్రఫ్రంట్, ఆంధ్రసేన నాయకుల అరెస్టు

విజయవాడ, ఏప్రిల్ 7: శ్రీ తెన్నేటి విశ్వనాథం— జై—ఆంధ్రఫ్రంట్ అధ్యక్షులు, శ్రీ తుమ్మల చౌదరి, జై—ఆంధ్ర ఫ్రంట్ కార్యదర్శి, శ్రీ తూమాటి బాలకోటేశ్వరరావు, రాష్ట్ర సోషలిస్టు పార్టీ కార్యదర్శిని నేటి మధ్యాహ్నం పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ప్రధాని రాక సందర్భంలో ఈచర్య తీసుకున్నట్లు తెలుస్తున్నది.

శ్రీ మాదాల జానకిరాం ఆంధ్రసేన అధ్యక్షులు, శ్రీ ఎ. వి. ఎల్. నరసింహారావు, ఆంధ్రసేన కార్యదర్శి, శ్రీయుతులు జాగర్లమూడి దుర్గాప్రసాద్, ఎ. సాంబశివరావు మరి 12 మంది ఆంధ్రసేన సభ్యులను ఒక హోటలు గదిలో వుండగా పోలీసులు నేటి మధ్యాహ్నం కస్టడీలోకి తీసుకున్నారు.

విజయవాడ స్వాతంత్ర్య సమరయోధుల సంఘ కార్యదర్శి శ్రీ బొప్పంగడ్డ రామలింగయ్య గారిని కూడా అరెస్టు చేశారు. ఆయన పోలీసు స్టేషన్‌లో నిరాహార దీక్ష ప్రారంభించారు.

విజయవాడ, ఏప్రిల్ 7 : ప్రధాని విజయవాడ రాక సందర్భంలో ఫ్రంట్స్ కల్చరల్ సెం

"అవును మరి! పాత స్కేళ్ల మీద అంకెలు చెరిపోయి ఉంటాయికదా సార్!"

టర్ (సత్యనారాయణపురం) అధ్యక్షులు శ్రీ కొర్నాని రాజన్‌ను అరెస్టు చేసినందుకు ఆ సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ బి. రవీంద్రనాథ్ నిరసన తెలియజేస్తూ వెంటనే ఆయన విడుదలను కోరారు.

మధురై, ఏప్రిల్ 7 : అఖిల భారత యాదవ మహాసభ ఈ నెల 19న శ్రీ ఎం.ఎం. జోస్ అధ్యక్షతన ఇక్కడ జరుగనుంది.

# రాష్ట్రానికి సహాయం: వాగ్దాన భంగం వుండదని ప్రధాని హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7 : కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి సహాయం చేయటం విషయములో పూర్వం యిచ్చినటువంటి వాగ్దానాలని భంగం చేయటం అనేది యే మాత్రం ఉండదనీ, ప్రణాళికాసంఘం, ఆర్థికశాఖ కూడబలుక్కొని వెనుకబడిన ప్రాంతాలకి ఎంతవరకు సహాయం చేయటం సాధ్యమో అంతవరకు సహాయం చేసి తీరుతారనీ, భారత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఇవేళ రాత్రి హైదరాబాద్ విమానాశ్రయములో ఢిల్లీ వెళ్లే ముందు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలియజేశారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆమె ప్రక్కనే ఆసీనులయి ఉన్నారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఇవేళ రాత్రి విమానంలో ఢిల్లీ వెళ్లినప్పుడు గవర్నరు శ్రీ ఖండుభాయ్‌దేశాయ్, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శాసనసభ సభాపతి శ్రీ పిదతల రంగారెడ్డి శాసనమండలి అధ్యక్షులు శ్రీ లోట రామస్వామి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ, మంత్రులు, మాజీ మంత్రులు, న్యాయమూర్తులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పలువురు ఘనమైన వీడ్కోలు యిచ్చారు.

—:o:—

## బంగ్లాదేశ్ ప్రధాని 10 న ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 : మాస్కోలో చికిత్తపొందుతున్న బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్‌రెహమాన్ ఈ నెల పదవ తేదీన ఢిల్లీ వస్తారు. ఢిల్లీలో ఎన్ని రోజులు ఉండేదీ ఇంకా తెలియలేదు. ప్రస్తుతం జరుగుతున్న త్రైపాక్షిక సమావేశ ఫలితాలను గురించి శ్రీమతి ఇందిరాగాంధితో ఈయన సంభాషణలు జరుపుతారు.

# గోధుమ వర్తకులకు ప్రధాని హెచ్చరిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7: గోధుమ టోకు వ్యాపారులు ప్రభుత్వంతో సహకరించకపోయినా, ప్రజలకు ద్రోహం చేసినా టోకు వ్యాపారాన్ని తిరిగి స్వాధీనపరుచుకోడానికి ప్రభుత్వం వెనుకాడదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హెచ్చరించారు.

నేడిక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆమె హర్యానాదురా ఆహార ధాన్యాలు సరసమైన ధరలకు ప్రజలకు అధికంచేయడుకు టోకువర్తకులు ప్రభుత్వంతో సహకరించగలరన్న ఉద్దేశంతో గోధుమవిధానం సడలించబడిందని, వర్తకులకు గట్టిషరతులు విధించబడినవని అన్నారు.

ప్రభుత్వం గోధుమవిధానాన్ని సడలించిందే తప్ప మూలవిధానాన్ని హత్తుకోలేదని, అన్ని విధానాల విషయంలోను తాము మొండిగా వ్యవహరించకుండా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకుంటామని శ్రీమతి గాంధి చెప్పారు.

ధర్మదేవత తమకన్నా కలదని తమకు విజయం ఖాయమని ప్రధాన మంత్రి అన్నారు. ఒక విధానం, ఒక కార్యక్రమంపున్న అధికారపక్షాన్ని అడిపోసుకోవడమే విధానంగాగల అతివాదపక్షాలు, ఆడరేక పోడిపోయి హింసామార్గాన్ని అవలంబించడం రోజుకొకటని శ్రీమతి గాంధి నేటి మధ్యాహ్నం గాంధిభవన్‌లో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సభలో మాట్లాడుతూ ప్రతిపక్షాలను నిశితంగా విమర్శించారు.

కాంగ్రెసువారంతా దేశంలోను, ప్రపంచంలోను ఇప్పుడేర్పడిన క్లిష్ట పరిస్థితిని, దీక్షతో జాగ్రతలోను కాంగ్రెసు సాధించిన అపూర్వ ఘనకార్యాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. కాంగ్రెసు ఎలాంటి సంజాయిషీ చెప్పుకొని క్షమాభిక్ష అడగవలసిన పనిలేదన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షురాలు శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య ప్రధానికి నిలువెత్తు పూలండను పెడలో వేశారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి వెంకట నారాయణ ప్రధానమంత్రికి సాష్టాంగ సమస్కారం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సాయంత్రం కాంగ్రెసు వారంతా ఒక త్రాటిపై నడుస్తున్నారని, ఈ మధ్య లభించిన ఎన్నికలతో విజయాలే అందుకు నిదర్శనమని చెప్పారు.

మంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రజాప్రభుత్వం రాష్ట్రంలో మళ్లీ ఏర్పడ్డాక ప్రధానమంత్రి రాక సర్వత్రదినమని, కాంగ్రెసుపక్షమంతా ఒక్కటిగా ప్రధాన మంత్రి అండను పుండగలదని చెప్పారు.

దేశంలోవున్న ఆర్థిక దుస్థితిని గూర్చి ప్రస్తావిస్తూ ధైర్యంతోను, స్థితప్రజ్ఞతతోను ఉద్ధృతమవుతున్న సమస్యలను ఎదుర్కొనవలసి వున్నదనీ, శాంతి భద్రతల పరిస్థితి ప్రభుత్వం చూడగలదని అన్నారు. భూమి సంస్కరణలు, బడుగు వర్గాల సముద్ధరణ, రైతులకు, కార్మికులకు సహాయం, పరిశ్రమల స్థాపనకు పేదలకు పట్టణాలలో గృహ నిర్మాణము అమలు కావడానికి అభ్యుదయకరము, సమర్థమైన పాలనే గాక అందుకు తగిన వాతావరణాన్ని సృష్టించవలసి వున్నదనీ, ఆమె సారధ్యంలో దేశం ముందుకు పోగలదని ఆకాంక్షను వెల్లడించారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తమ ప్రసంగంలో ఇట్లా చెప్పారు "ఇది చాలా అసాధారణ మయిన రోజులు. మన కాంగ్రెస్ పక్షం ఇటువంటి సమయాన్ని ఇది వరకు చూడనే వుండలేదు. ఈ పక్షమలు మనకు అధికారమే దాదుంటుందేమోనంటే ప్రతిపక్షంలోనూ, ఏదోరకమైన విపరీత స్థితి వున్నది ప్రధానప్రత్యామ్నాయాలు, ఆర్థిక ధరలు, నిరుద్యోగులు మరి సర్వేసర్వత్రా వున్న సమస్యలు మరీ జటిలాలేక, ఎక్కడికంటే జనాన్నిలెప్పుడు ని పనిచేయించుకుపోవలంటున్న— అక్కడా ఏదో మరొక సమస్యలుంటే వున్నవి అందుకే లేదా బాధలు వున్నవే పోయినా రాలేదాలు కాలు మోసుకు తిరిగారం అంతా పరదంగా పెట్టి దీక్షన్న ప్రజలను దేశంలోనే లేదు అందు మన్న ధైర్యంగా మనకు ఎదుర్కొన్న స

# పరీక్షలు - వ్యవహారిక భాష

డా. రాళ్ళబండి శ్రీరామశాస్త్రి

అన్ని రంగాల్లోనూ చోటు చేసుకున్న వ్యవహారిక భాష విశ్వ విద్యాలయ ప్రాంగణంలో ప్రవేశించలేకపోవటం శోచనీయం. ఈమధ్య సిద్ధాంత వ్యాసాలు వ్యవహారిక భాషలోనే విడిగారాసి తీరాలి. మారేకాలంతో పనం కూడా మారాలి కానీ ఇంకా నన్నయ నాటి భాషనే పట్టుక్కూచ్చోటం అశాస్త్రీయం.

అలాగని గ్రాంథిక భాషంటే నాకు గౌరవం లేకపోలేదు. గ్రాంథిక భాషలోవున్న కావ్యాల్ని నిషేధించాలని నా ఉద్దేశంకాదు. గ్రాంథిక భాషలో విద్యా బోధన జరగనప్పుడు పరీక్షలు మాత్రం గ్రాంథిక భాషలో ఎందుకురాయాలి? పట్టుమని నాలుగు వాక్యాలు రాసేటప్పటికి వాక్యానికి నాలుగు తప్పులు రావటం గమనిస్తూనేవున్నాం. అలాంటప్పుడు వాళ్ళ భావాల్ని పూర్తిగా వ్యక్తం చేయటానికి తగిన స్వేచ్ఛ ఇస్తే తప్పేమిటో అర్థం కావటంలేదు.

ఈమధ్య వ్యవహారిక భాష విశ్వ విద్యాలయాల్లో కూడా అమలు జరపటాన్ని సమర్థిస్తూ హో రెండు మూడు సమావేశాలు జరిగాయి. ఆచార్య భట్టిరాజు కృష్ణమూర్తి గారూ, తూమాటి దొణప్పగారూ, మిత్రులు డా. చేకూరి రామారావుగారులాంటి భాషా శాస్త్రవేత్తలంతా వ్యవహారిక భాషను సమర్థిస్తూ చేసిన ప్రతిపాదనలూ, వెలిబుచ్చిన అభిప్రాయాలూ శాస్త్ర సమ్మతాలు.

ఆ సందర్భంలోనే ఇంటర్మీడియటు దగ్గర్నించీ ఎమ్మే వరకూగాల సమాధానపత్రాలు పరిశోధించటం జరిగింది. నేను కూడా కొన్ని పత్రాలు పరిశీలించాను. విద్యార్థులు చేసిన తప్పులు రక రకాల శీర్షికలకింద విభజిస్తూ నాకు తోచిన కొన్ని అభిప్రాయాల్ని విపులీకరించటమే ఈ వ్యాసంలోని ఆంతర్యం.

విద్యార్థుల్లో ముఖ్యంగా గమనించతగ్గవి వర్ణక్రమ దోషాలు. వీటిని ఈకింది విధంగా వర్గీకరించవచ్చు.

## (1) శ. ష. స వర్ణాల తారుమారు

జన్మస్థానాలు వేరైనా ఒకే ప్రయత్నం వల్ల పుట్టిన ఈ మూడు వర్ణాల్ని రాయటంలో విద్యార్థులు తడబడుతూ వుంటారు. ఉదాహరణకు ఈ కింది పదాల్ని పరిశీలించండి!

అవశరము.
నిరక్షరాత్యత, నిరశించిస—కు బదులు—శ—)
వసపరకుకొను (శ కు బదులు —స—వర్ణం)
శిద్ధాంతము, ('స' కు బదులు 'శ' వర్ణం)
హోశ్యము. ('స' కు బదులు 'శ' వర్ణం)

ఈ శ, స, వర్ణాలు ఒకే పదంలో వున్నప్పుడు ఒకదాని కొకటి రాస్తూ వుండటం గానీ, రెండూ ఒకే వర్ణాలు రాస్తూ వుండటం గానీ గమనించండి.

ప్రశంశనీయమైన ('స' కు బదులు 'శ'వర్ణం)
విశ్వశించుచున్నాడు ('స' కు బదులు 'శ'వర్ణం)
శాశనము ('స' కు బదులు 'శ' వర్ణం)
సుంర (('శ' కు బదులు 'స' వర్ణం)

పదాదినిగానీ, అచ్చులమధ్యగానీవున్న చవర్ణానికి బదులు 'స' వర్ణం, 'స' వర్ణానికి బదులు 'చ' వర్ణం రాయటం గమనార్హం. మూల ద్రావిడ 'చ' వర్ణం 'స' వర్ణంగా మారటం సహజమని భాషా శాస్త్రవేత్తల అభిప్రాయం. ఉదాహరణల్ని గమనించండి.

విశార్పము ('చ' కు బదులు 'శ' వర్ణం.)
సమత్కారము ('చ' కు బదులు 'స' వర్ణం.)

కొన్ని సమాధాన పత్రాల్లో శ వర్ణానికి బదులు ష వర్ణం కనిపిస్తుంది. దీన్నిబట్టి ఇవి తెలంగాణా విద్యార్థుల పేపర్లని స్పష్టంగా చెప్పొచ్చు. అరబ్బీ, ఉర్దూ భాషలవల్ల ప్రభావితమైన ప్రాంతీయులు కాబట్టి వాళ్ళ ఉచ్చారణ ప్రకారం రాసిన ష వర్ణ ఘటిత పదాల్ని తప్పులుగా ఎత్తి చూపాల్సిన పనిలేదు.

కృషించి ('శ' కు బదులు 'ష' వర్ణం)
దర్శించెను ('శ' కు బదులు 'ష' వర్ణం.)
సాదృష్యం ('శ' కు బదులు 'ష' వర్ణం.)

సంయుక్త వర్ణ (క్లస్టర్స్) ఘటిత పదాల్ని రాసే సందర్భాల్లో 'శ్ చ్' ల్ని కలిపి 'చ్చ' గా రాయకం, 'చ్చ' ను విడగొట్టి రాయటం కేవలం భ్రమవల్లే జరుగుతుంది.

సాచ్చాయులు ('శ్చ' కు బదులు 'చ్చ' వర్ణం)
'నిశ్చయము' అనే పద సామ్యావల్ల 'స్వేశ్చ' అనే పదాన్ని రాయటం జరిగింది.

## (2) అల్పప్రాణాలు — మహాప్రాణాలు

సంస్కృతం మొదలయిన ఇతర భాషల ప్రభావంవల్ల తెలుగు వర్ణమాలలో మహాప్రాణాలు ప్రవేశించాయి. మహా ప్రాణ వర్ణాలు రాసేటప్పుడు ఒత్తులు జారిపోవటం, ఒక చోట పడాల్సిన ఒత్తులు మరోచోటపడుతూ వుండటం గమనిస్తూనే వున్నాం. అల్ప ప్రాణ మహా ప్రాణ వర్ణాలు ఒకే పదంలో వున్నప్పుడే ఇలాంటి తడబాట్లు వస్తూవుంటాయి. మహా ప్రాణ వర్ణాలలేనిచోట్ల మహా ప్రాణ వర్ణాల్తో ఉచ్చరించటం శిష్ట సంప్రదాయమనీ, అలా ఉచ్చరిస్తేగానీ సరిగ్గా ఉచ్చరించినట్లు కాదనే భ్రమవల్ల జరుగుతుంది. ఇవే కృతక ప్రామాణికాలు.

(హైపర్ క్రిక్స్‌పాగా) చలామణి అవుతాయి. ఉదాహరణలు.

1. స్వార్థపరులు
   అర్థికము — ఒత్తులు జారిపోయి వుండొచ్చు.
2. సంభందము నిభందము భోదించు—'ద' వర్ణాని కుండవలసిన ఒత్తులు బ వర్ణానికి మారింది బోదించు
3. ఖ్యితము దురదృష్టము నిర్దుష్టము వెంటనే, హాశ్చర్యభరితము కృతక ప్రామాణికాలు.

(ఇంకా వుంది)

# ప్రతిపక్షాల ప్రవర్తన

(1వ పేజీ తరువాయి)

ముందుకు వెళ్లక పోతే, సగం పరకైనా వెళ్లక పోతే, ఎప్పటికీ గమ్యం చేరలేము.

ఆంధ్రలో ఆందోళన సందర్భంలోతాను పర్యటించలేదనే ఆరోపణను ప్రధాని వర్గోక్షంగా ప్రస్తావించి, ప్రజల కష్ట సుఖాలు చూడటం తమ కర్తవ్యమని, అన్ని ప్రాంతాలలో తిరగవలసిన అవసరం ఉందని అన్నారు.

పూనాలో ప్రధానిని రానివ్వబోమని ప్రతిపక్షాలు ప్రగల్భాలు పలికాయని, అయితే కాంగ్రెస్ పార్టీ మేర్కొని ఎన్నడూ జరగనంతటి సభను జరిగిందని శ్రీమతి గాంధి వివరించారు.

ఆందోళనలు ఎన్నడూ శాంతియుతంగా జరుగవని, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలుగుతుందని,

మరణాలు సంభవించవచ్చని, ప్రభుత్వం ప్రతిష్టంభనకు గురి అవుతుందని ఆమె పేర్కొన్నారు. కొత్త రైలు మార్గం నిర్మాణంలో నిమగ్నమైన ఇంజనీర్లకు, కార్మికులకు, ఈ ప్రాంతం ప్రజలకు ఆమె శుభాకాంక్షలు తెల్పారు.

అంతకు ముందు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు స్వాగతం చెబుతూ స్వాతంత్ర్యం వచ్చిన 25 ఏండ్ల తరువాత బీదీ నగర్—నడికుడి రైలు మార్గం నిర్మింపబడుతోందని అన్నారు. దీనితోపాటు మారక్కగుంటూరు మీటరుగేజి మార్గం 8 కోట్ల వ్యయంతో బ్రాడ్‌గేజిగా మార్చబడడం ముదావహమని, రెండు పనులు నాలుగేండ్లలో పూర్తి అవుతాయని ముఖ్యమంత్రి చెప్పారు. కొత్త రైలు మార్గానికి శంకుస్థాపన జరగడం ఈ ప్రాంతం ప్రజలకు పర్వదినమని శ్రీ వెంగళరావు అభివర్ణించారు.

ఈ మార్గం నిర్మాణం నాలుగేండ్లు సాగుతుందని, 25 వేల మందికి ఉపాధికలుగుతుందని ఆయన చెప్పారు. నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో వ్యవసాయోత్పత్తుల రవాణాకు రైలు మార్గం దోహదం చేస్తుందని శ్రీ వెంగళరావు వివరించారు.

రైల్వే మంత్రి శ్రీ లలిత్ నారాయణ మిశ్రా ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లోని వెనుకబడిన ప్రాంతమైన తెలంగాణా అవసరాల పట్ల తాము ఆతృతతో ఉండి ప్రాముఖ్యమిస్తున్నామన్నారు. రైల్వే మార్గాల అభివృద్ధికి దక్షిణాదిని నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలను శ్రీ మిశ్రా ఖండించారు.

బీబీనగర్—నడికుడి రైలు మార్గంవల్ల ఖనిజసంపద వెలికి తీయడానికి వీలుఅవుతుందని, తద్వారా పారిశ్రామికాభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు.

ఈ రైలుమార్గం నిర్మాణం, గుంటూరు మాచెర్ల మార్గం బ్రాడ్‌గేజి చెయ్యడంవల్ల, హైదరాబాద్ గుంటూరుల మధ్య దూరం 100 కిలోమీటర్లు తగ్గగలదని శ్రీ మిశ్రా చెప్పారు.

ఈ మార్గం నిర్మాణానికి స్థలాన్ని ఉచితంగా ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి శ్రీ మిశ్రా కృతజ్ఞత తెల్పారు. దక్షిణాదినపలు పథకాలు అమలుకు రు 189 కోట్లు వ్యయపరుస్తున్నామని, వాటివల్ల దక్షిణ భారతదేశంవ్యవసాయకంగా, పారిశ్రామికంగా, ఆర్థికంగా పురోగమించగలదని శ్రీ మిశ్రా పేర్కొన్నారు.

—:o:—

## బీర్ ఫ్యాక్టరీలకు ఇక అనుమతించరు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: బీర్ ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి వచ్చిన, పరిశీలనలో వున్న అన్ని అర్జీలను నిరాకరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇంతవరకు మంజూరైన అర్జీలు అయిదవ పంచవర్ష ప్రణాళికకింద లక్ష్యించిన ఉత్పత్తిని మించివున్నవట.

రాష్ట్రాలుకూడా కొత్తగా బీర్ ఉత్పత్తికి లైసెన్సులు ఇవ్వరాదని కేంద్రం ఆదేశాలు పంపింది కూడా.

## సమ్మెకు గుజరాత్ ప్రభుత్వ సిబ్బంది సముఖత

అహమ్మదాబాదు, ఏప్రిల్ 7: దేశంలోని రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు ఈ నెల 9వ తేదీన జరపనున్న సమ్మెలో గుజరాత్ ప్రభుత్వానికి చెందిన మూడులక్షలమంది ఉద్యోగులు కూడా పాల్గొంటున్నారని వారి సంఘం కార్యదర్శి శ్రీ మహేంద్ర నేడోక ప్రకటనచేశారు.

# పరీక్షాధికారిని కరిచిన విద్యార్థిని

షిల్లాంగ్, ఏప్రిల్ 7: హెచ్. ఎస్. ఎల్. సి. పరీక్ష జరుగుతున్న గౌహతి బాలికోన్నత పాఠశాలలో ఒక విద్యార్థిని ఒక పరీక్షా పర్యవేక్షకుని గట్టిగా కరిచింది. ఆమెను పరీక్ష హాలునుంచి బయటకు పంపడానికి పోలీసుల సహాయం కోరవలసి వచ్చింది.

ఆ విద్యార్థిని వాటుగా వుంచిన కాగితాలనుంచి కాపీకొట్టడం ప్రారంభించింది. ఇది పరీక్షా పర్యవేక్షకుని కంటపడింది. ఆమెనుంచి కాగితాలు లీనుకొనడానికి ప్రయత్నించగా, ఆ విద్యార్థిని గట్టిగా కరిచింది. ఆ విద్యార్థినిని డిబార్ జేశారు.

—:o:—

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: డాక్టర్ కమల్ హుస్సేన్ బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి నిన్న సాయంకాలం విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌ను కలుసుకొని సమాలోచనలు జరిపారు.

# భారతీయ రచయితల కర్తవ్యం: ప్రధాని విజ్ఞప్తి

పూనా, ఏప్రిల్ 7: ప్రజామధ్య ఆత్మీయతను పెంపొందించేందుకు సాహిత్యం ముఖ్యంగా భారత్ వంటి దేశాలలో సాహిత్యానికి ప్రముఖ పాత్ర వహించాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న యిచ్చటపేర్కొన్నారు.

మరాటీ సాహిత్య చరిత్రను గూర్చి రచింపబడిన మరాటీ "వాంగ్మయ జ్యోతి" మూడు సంపుటాలను ప్రధాని నిన్న ఆవిష్కరిస్తూ భారతీయ రచయితలు యితర భాషలో గల రచనలను తమ మాతృ భాషలోనికి అనువదించాలని కోరారు.

## ఆగాఖాన్ భవనం సందర్శన

ప్రధాని శ్రీమతి గాంధి నిన్న ఆగాఖాన్ భవనాన్ని సందర్శించి భవనం అభివృద్ధి కార్యక్రమాలను గురించి తెలుసుకున్నారు. జాతీయ గాంధి స్మారక నిధి అధ్యక్షుడు శ్రీ శ్రీమన్నారాయన్ ఆవిడకు భవనాన్ని చూపారు. మహాత్మా గాంధి సతీమణి కస్తూరిభాగాంధి సమాధి పైనా, గాంధి కార్యదర్శి మహాదేవ్ దేశాయ్ సమాధి పైనా ప్రధాని పుష్పగుచ్చాలుంచారు.

ఆగాఖాన్ భవన ప్రాంగణంలో ప్రధాని రక్త అశోక్ అనే మొక్కను పాతిపెట్టారు.

## ప్రధాని పర్యటన విజయవంతం

పూనా నగరంలో ప్రధాని జరిపిన పర్యటన విజయవంతమైనదని ప్రతిపక్షాలకు యిది చెంపపెట్టువంటిదని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. కె. సవంత్ నిన్న వ్యాఖ్యానించారు.

## పోలీసులచే బాష్పవాయువు

ప్రధాని జరిపిన పూనా నగర పర్యటనలో నిన్న ఒకే ఒక సంఘటన జరిగింది. ప్రధాని విమానాశ్రయం నుండి విశ్వవిద్యాలయానికి వస్తున్న సమయంలో ఒక చోట రోడ్డు పక్కన కట్టిన కంచెలను తోసుకుని కొందరు ప్రదర్శకులు ముందుకు రాబోయినప్పుడు పోలీసులు లాఠీచార్జి జరిపి బాష్పవాయువు ప్రయోగించారు. ఈ సందర్భంలో పోలీసులు 11 మందిని అరెస్టు చేశారు.

## ప్రతిపక్షాల బహిరంగసభ

పూనా నగరంలోని రేస్‌కోర్సు మైదానంలో ప్రధాని ప్రసంగించేందుకు కాంగ్రెసుపార్టీ ఏర్పాటు చేసిన బహిరంగసభ జరిగిన సమయంలోనే వారిత్రాత్మక షన్వర్‌వాడా మైదానంలో కాంగ్రెసేతర ప్రతిపక్షాల పెద్ద బహిరంగ సభ జరిపాయి. సభకు సంస్థాకాంగ్రెస్ నాయకుడు పూనా మేయరు అయిన శ్రీ శాంతారామ్ దివేకర్ అధ్యక్షత వహించారు.

కాంగ్రెసు పార్టీ ఉపద్రవ్య చర్యలను ప్రారంభించిందనీ వీటి ని ప్రతిఘటించటానికి ఉద్యమం పదపాలనీ కోరుతూ యీ సభ ఒక తీర్మానం ఆమోదించింది.

—:o:—

## పోలీసులచే బాష్పవాయువు

ప్రధాని జరిపిన పూనా నగర పర్యటనలో నిన్న ఒకే ఒక సంఘటన జరిగింది. ప్రధాని విమానాశ్రయం నుండి విశ్వవిద్యాలయానికి వస్తున్న సమయంలో ఒక చోట రోడ్డు పక్కన కట్టిన కంచెలను తోసుకుని కొందరు ప్రదర్శకులు ముందుకు రాబోయినప్పుడు పోలీసులు లాఠీచార్జి జరిపి బాష్పవాయువు ప్రయోగించారు. ఈ సందర్భంలో పోలీసులు 11 మందిని అరెస్టు చేశారు.

## ఆంధ్రప్రదేశ్ రక్షకురాలు

(1వ పేజీ తరువాయి)

సూచించారు. రానున్న క్లిష్టకాలంలో, ముఖ్యంగా బడవ ప్రణాళికా కాలంలో ప్రధాన మంత్రి, భారత ప్రభుత్వమూ మనం కన్న కలలు ఫలప్రదం కావడానికి అన్ని విధాలా మనకు తోడ్పడగలరని నేను విశ్వసిస్తున్నాను.

ఆది నుంచి కాంగ్రెసు చరిత్రను ఒకసారి పరిశీలించి చూస్తే దక్షిణాదిన కాంగ్రెసు వ్యవస్థకు ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడూ పటిష్టమైన కోటగోడగా ఉంటూ వచ్చిన విషయం స్పష్టపడుతుంది. ఎన్నోక్లిష్ట సమయాలలో ఇది నెహ్రూ, గాంధిజీల వెనుక అండగా నించింది. గతంలో అనేక సందర్భాలలో ఆంధ్ర కాంగ్రెసుకు చెందిన అతిరథ మహారథులవంటి నాయకులు మొత్తం యావద్భారత దేశానికీ ఆదర్శప్రాయంగా నిలిచారు. ఉదాహరణకు మహాత్మాగాంధిజీ మూడు ముఖ్యమైన అంశాలను బహిష్కరించమని దేశ ప్రజలకు పిలుపు యివ్వడానికి బాగా ముందుగానే 1915లో దేశభక్తి కొండా వెంకటప్పయ్య పంతులుగారు ఎంతో ఉజ్వలంగా ఉన్న తమ న్యాయవాద వృత్తిని విడనాడి తమ దేశభక్తిని ప్రకటించుకున్నారు. అంతేకాదు గాంధిజీ ప్రారంభించిన బర్దోలీ సత్యాగ్రహానికి చాలా ముందే కొండా వెంకటప్పయ్య పంతులుగారు పెదనందిపాడు పన్నుల నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించి గాంధిజీ మెప్పుపొందారు. ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి వీరాల—పేరాల ఉద్యమం మన స్వాతంత్ర్య పోరాట చరిత్రలో అత్యంత ఉజ్వలమైన ఘట్టంగా పేర్కొనవచ్చు. దీనిని గాంధిజీ విశేషంగా శ్లాఘించారు. అఖిలభారతి పని ప్రశంసలను యిది అందుకుంది. అందుచేతనే స్వారంత్ర్యానికి పూర్వం అనేకసార్లు ఆంధ్రప్రదేశ్ యావద్భారతానికి మార్గదర్శకత్వం వహించిందని చెప్పితే అది ఎంత మాత్రమూ అతిశయోక్తికాదు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాలంలో కూడా ఆంధ్రప్రదేశ్ ఏ మాత్రం వెనుకంజ వేయలేదు. 1950—1970 మధ్యకాలంలో దక్షిణాది రాష్ట్రాలు చాలా వరకు రాజకీయంగా అత్యంత క్లిష్టకాలాన్ని అధిగమించవలసి వచ్చాయి కాని ఆంధ్రప్రదేశ్ మాత్రం కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉండి అగ్రశ్రేణిజాతీయ నాయకులకు ఒకవిధమైన రాజకీయ పూరటను కల్పిస్తూ వచ్చింది. ఇటీవలి కాలంలో కాంగ్రెసు వ్యవస్థలో సంభవించిన అగాధంలాంటి చీలిక రాష్ట్ర సమగ్రతా స్వరూపానికి అంత ఎక్కువ నష్టాన్ని కలిగించలేదనేచెప్పాలి.

# ప్రతిభనుబట్టి ఉద్యోగాలు : ప్రధాని వివరణ

( 1 వపేజీ తరువాయి )

విస్తూ చాలా దూరంలో ఇక్కడి నుంచి ఒక నిర్ణయం తీసుకోవడం సాధ్యమైన విషయం కాదుగానీ, రెండు కార్మాగారాలు వేరువేరుగా పరిగణించేందుకు ప్రయత్నం జరుగుతుందని అయితే జాతీయ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని రెండు కర్మాగారాలు తమ కార్యక్రమాలు సమన్వయం చేసుకుంటూ, సహకారదోరణితో పని చేయాలని కోరారు.

కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం హిందూస్థాన్ కేబుల్స్‌లో ఉత్పత్తి అయిన కొన్ని కేబుళ్లను తంతిమరియు శాఖ అవసరాల కోసం కమ్యూనికేషన్‌లమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి అప్పగిస్తూ, దేశం అభివృద్ధి చెందడానికి అవసరమైన పునాదిని ప్రభుత్వరంగం ఏ విధంగా కట్టిందనగలదో ఈ ప్రాజెక్టువల్ల విదితం అవుతుందని అన్నారు. సాంప్రదాయకమైన రకాలేగాక క్రొత్తరకాల కేబుళ్లు కూడా ఈ కర్మాగారంలో తయారు కాగలవని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

కేబుళ్ళ కొరత దృష్ట్యా హైదరాబాదు కర్మాగారాన్ని బాగా పెంచాలని శ్రీ బ్రహ్మానంద రెడ్డి తమ ప్రసంగంలో ప్రభుత్వానికి సూచించారు. శ్రద్ధతో, కలసికట్టుగా పని చేస్తే సాధించలేని అభివృద్ధి లేదని ఈ ప్రాజెక్టు రుజువు చేసిందని ఆయన చెప్పారు. రెండు వుర సంవత్సరాల నిర్ణీత కాలంలోనే ఈ ప్రాజెక్టు ఉత్పత్తిని ప్రారంభించింది. ఈ పరిశ్రమవలన ఏటా ఎనిమిది కోట్ల రూపాయల విదేశీమారక ద్రవ్యం పొదుపు అవుతుందని అంచనా.

అనుకున్న సమయంలోగా నే కర్మాగారం చురుకుగా నిర్మాణమై, ఉత్పత్తి ప్రారంభించినందుకు ప్రధానమంత్రి, కేంద్రమంత్రులు ప్రాజెక్టు అధికారి కె. ఎల్. రెడ్డిని, ఇతర నిపుణులను, కార్మికులను ప్రత్యేకంగా అభినందించారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రధానమంత్రి నాయకత్వానికి బాహాటంగా నవాలు ఎదురైనప్పుడు దేశ భవిష్యత్తుగాలిలో దీపంలా అల్లాడినప్పుడు ఆంధ్రప్రజలం మన మందరం ఒకే వ్యక్తిగా ఆమెకు అండగా నిలిచి ఆమె నాయకత్వం మీదా ఆమె కార్యక్రమాల మీదా మన విశ్వాసాన్ని పునరుద్ఘాటించాం. ఆంధ్రప్రదేశ్ అన్నివేళలకాంగ్రెస్‌కు దన్నుగా నిలిచి ఉంది. అప్పుడేకాదుఇప్పుడు కూడా గౌరవనీయమైన ప్రధాని! వచ్చేసంవత్సరకూ మేము కాంగ్రెస్ సంస్థకూ మా అండదండలను అందజేస్తుండగలమని మీకు నమ్మకంగా హామీ యిస్తున్నాము.

ప్రారంభంలో మాట్లాడుతూ, ఈ కర్మాగారం వలన పదమూడు వందల మందికి ఉపాధి లభిస్తుందని, స్వల్ప కాలంలో విజయవంతంగా ఉత్పత్తి ప్రారంభించిన ఈ కర్మాగారం, ప్రభుత్వ రంగం పరిశ్రమలు ఖర్చు అయినవి, కాలం పట్టేవి, అసమర్థంగా పని చేసేటువంటివి అనే విమర్శ నిరాధారమైనదని రుజువు చేస్తుందని చెప్పారు.

శ్రీ కె. ఎల్. రెడ్డి స్వాగతమిస్తూ, ఈ పరిశ్రమతో దేశంలో టెలిఫోన్ పదుపాయం మరింత సంవృద్ధిగా సమర్థవంతంగా దొరుకుతుందనే ఆశాభావం వెలిబుచ్చారు.

శ్రీమతి గాంధి నగరంనుంచి చెర్లపల్లి వెళ్లిన దారిపొడువునా అసంఖ్యాకంగా ప్రజలు స్వాగతమిచ్చారు. దారి పొడువునా ప్రజలను అదుపులో ఉంచేందుకు పి. డబ్ల్యు. డి. సిబ్బంది పరుసగా కర్రలతో కట్టిన చక్కని ఏర్పాట్లు చేశారు అవాంచనీయమైన సంఘటనలు ఏవీ జరుగకుండా గట్టి పోలీసు బందోబస్తు కూడా జరిగింది.

# విజయవాడలో ప్రధాని

(1 పేజీ తరువాయి)

నికి ఘన స్వాగతం పలికారు.

ఈ సెంటరులోనే కొందరు యువకులు జై ఆంధ్ర నినాదాలు చేయడం విన్పించింది. ప్రధాని వెంటనే ఎండ మాడిపోయున్నా కూడా ప్రధాని టాపులేనికారులో నిలబడి ప్రయాణం చేసి దానికి పూనాలనుండి అవతరించిన యూనటుడి తమ అభివాదాలను స్వీకరించడం ప్రజలకు ఆశ్చర్యం కల్గించింది. ప్రజలు కూడా తమ ప్రియతమ నాయకురాలిని చూడడం కోసం గంటల తరబడి మండు టెండలో నిల్చున్నారు. విమానాశ్రయంలోను దారిపొడవునా పోలీసుశాఖ అసాధారణమైన నరీతిలో భద్రత్మాత్మ చర్యలు తీసుకున్నది. విమానాశ్రయంలో పత్రికల వారిని, ఇతరులను కూడా గుర్తింపు కార్డులను చూపించమని అధికారులు కోరడం జరిగింది. సాదాదుస్తులలో ఉన్న పోలీసులు విమానాశ్రయంలోను దాడిపొడవునా అసంఖ్యాకంగా ఉన్నారు.

పత్రికల వారికో సం కేటాయించినకార్లను ప్రధాని కారు వెంట వెళ్లే కార్ల జాబితాలో చేర్చక పోవడం వల్ల, 60వ కారులోనో 70వ కారులోనూ విలేఖరులు ఉండడం వల్ల ముందు ఏమి జరిగింది తెలుసుకోడం చాలా కష్టమయింది. ప్రధాని విజయవాడ నుంచి రాయనపాడు సమీపంలోని వ్యాగన్ల కర్మాగారం స్థలానికి వెళ్లి అక్కడ శంకుస్థాపనోత్సవంలో పాల్గొన్నారు.

## మార్క్సిస్టు సదర్శకులచే రాళ్లు

విజయవాడ, ఏప్రిల్ 7: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ వచ్చినప్పుడు విమానాశ్రయం వెలుపల ప్రదర్శనలు జరిపిన మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలలో ఒక వర్గం వారు దవర్జన్యానికి దిగడం సంభవించింది. ప్రధాని బృందం కార్లు వెళ్ళిపోయాక ఈ సంఘటన జరిగింది. చివరి కార్లలోని వారి పై ప్రదర్శకులు రాళ్లు విసిరి, బెండా కర్రలతో టపటపా కొట్టారు. పత్రికా విలేఖరులు వున్న ఒక జీపు కూడా దీనికి గురి అయింది. ప్రదర్శకులు విసిరిన పెద్ద మట్టి బెడ్డ వచ్చి ఒక విలేఖరి చాతీ మీద తగిలింది. మరో విలేఖరికి చేయి మీద తగిలింది. జీపు డ్రయివరు ప్రక్క సీటులో వున్న మరో విలేఖరికి జెండా కర్రలు తగిలాయి. ఆ జీపు వెనుక కార్లపై కూడా ప్రదర్శకులు మట్టి గడ్డలు విసిరి జెండా కర్రలతో కార్లను బాదారు. పోలీసులు సకాలంలో జోక్యం చేసుకొని ప్రదర్శకులను వెనుకకు నెట్టి వేయడం కన్పించింది. ఈ సంఘటన మినహా ప్రధాని రాక సందర్భంగా ఏలాంటి అవాంచనీయ సంఘటన జరుగలేదు.

# ఇంట గెలిచి..!

ఇటీవల ఒక నటుడు నా దగ్గరికి వచ్చాడు. అతను హిందీ విలన్ శత్రు లాగా కనిపించాడు. ఒకవేళ ఆయన తమ్ముడేమో అనుకొన్నాను. కాదు.....తెనాలికి దగ్గరివాడు అని తెలుసుకొన్నాను.

ఏమిటీ యిలా వచ్చారు అని ప్రశ్నించాను. దుష్ట పాత్రలను పోషించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు, దొరబాబు చిత్రంలో చిన్న వేషం ధరించినట్లు, ఆ వేషానికి అక్కినేని సర్టిఫికేటు యిచ్చినట్లు అతగాడు చెప్పి, విలన్ వేషాలు యిస్తానని వాగ్దానం చేసినవారి పిన్నమను కూడా వివరించాడు.

దీన్కాప్లికేషన్లు ఏమిటి అని అడిగాను. పూనా ఫిలిం ఇన్‌స్టిట్యూటులో యాక్టింగులో డిప్లొమా వచ్చినట్లు, అక్కడ రెండు, మూడు హిందీ ఆఫర్లు వచ్చినట్లు, వాటిని కాదనన్నట్లు, ఇంట గెలిచి రచ్చ గెలుదామన్న ఉద్దేశం తనకున్నట్లు అతగాడు చెప్పాడు.

ఇంతకీ నే చెప్తున్న నటుడికి నుంచి పర్సనాలిటీ వుంది. చూపులో, విలని కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. విలన్ల కొరతను తీర్చగలడని పూనానుండి అవతరించిన యీనటుడి పేరు చిరంజీవి రవికుమార్.

# దినఫలం

శ్రీ సోమవారం
శక సం. 1896 చైత్ర మాసం 18

★ మేషం:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి.

★ వృషభం:— అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు.

★ మిథునం:— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

★ కర్కాటకం:— ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్తివ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

★ సింహం:— అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి.

★ కన్య:— నూతన విషయాలను తెల్సుకొంటారు. కుటుంబ సంతోషం లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి.

★ తుల:— మీ కార్యక్రమాలు బాగుంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు. ప్రయాణాలు ఫలించగలవు.

★ వృశ్చికం:— మీరు శ్రమపడినా, ప్రయోజనం ఉండదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది.

★ ధనుస్సు:— వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

★ మకరం:— ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి.

★ కుంభం:— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

★ మీనం:— మీ కార్యక్రమాల్లో చికాకులు యేర్పడతాయి. వృత్తిలో యెవరినీ నమ్మడం తగదు.

-మహేష్.

# జయప్రకాశ్ పైప్రధానివిమర్శ: జనసంఘ్ ఎం. పి.ల ఖండన

ఉజ్జయిని, ఏప్రిల్ 7: సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాష్ నారాయన్ నిజాయితీని గురించి సందేహం కలిగించే విధంగా పరోక్షంగా సూచిస్తూ ఎధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటనలు చేయటం పట్ల 20 మంది జనసంఘం పార్లమెంటు సభ్యులు నిన్న తమ తీవ్ర అభ్యంతరం తెలియజేశారు. సర్వోదయ నాయకునిపై అధికార పక్షం రాసే ఒకవర్గం తీవ్రమైన దుష్ప్రచారం సాగించడం గర్హనీయం అని కూడా వారు నిశితంగా విమర్శించారు.

ఈ పార్లమెంటు సభ్యులు తాము విడుదల చేసిన ఒక సంయుక్త ప్రకటనలో శ్రీ నారాయన్‌తో అనేక రాజకీయ అంశాలపై తమకు అభిప్రాయ బేధాలున్నా, శ్రీ జయప్రకాష్‌జీ భారత రాజకీయ రంగంలో అత్యున్నతులైన బహుకొలది మంది వ్యక్తులలో ఒకరనటంలోనూ వారి నిజాయితీని, చిత్తశుద్ధిని శంకించే ఆస్కారం లేదనీ అనటంలో ఎంత మాత్రమూ సందేహం లేదు అని విస్పష్టంగా పేర్కొన్నారు.

ఈ ప్రకటనపై సంతకాలు చేసినవారిలో

# పాక్ యుద్ధఖైదీల సమస్య పరిష్కారకృషి : త్రైపాక్షిక చర్చలలో ఆశావహ ధోరణి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 : కీలకమైన 195 మంది యుద్ధఖైదీల సమస్యపై బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లకు పరస్పరం సంతృప్తికరమైన పరిష్కారాన్ని కనుగొనడానికి, భారత్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ త్రైపాక్షిక సమావేశంలో ప్రతిష్టంభన ఏర్పడకుండా నివారించడానికి నిన్న చిత్తశుద్ధితో కృషిసాగింది. ఈ త్రైపాక్షిక సమావేశం నేడు కూడా కొనసాగుతుంది.

నిన్న రాత్రి 9 గంటలకు కొద్ది నిమిషాల ముందు సలహాదారు లెవరు లేకుండా మూడుదేశాల విదేశాంగ మంత్రులు తమ రెండవ సమావేశం ముగించారు. మూడు పక్షాలకు చెందిన అధికారవర్గాలవారు ఈ ఈ సమావేశం పట్ల, ఆశాభావం వ్యక్తపరచారు.

నిన్న సమావేశంలో ప్రగతిలేనిచో, నేటి చర్చలు కొనసాగింపబడేవీవానని, ఒకప్రభుత్వ సమాధానంగా భారత ప్రతినిధి చెప్పారు.

ఈ సమస్యకు ఒక రాజకీయ పరిష్కారం కనుగొనాలన్న దృష్టితో బహుశా మంత్రులు సమావేశమవుతూ వుండవచ్చు.

నిన్న సాయంత్రం సమావేశం ప్రారంభానికి ముందు బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డాక్టర్ కమల్ హొస్సేన్, భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌తో 70 నిమిషాలసేపు చర్చించారు. తర్వాత వారిద్దరు కలిసి పాకిస్తాన్ విదేశాంగమంత్రి అజీజ్ అహ్మద్‌తో చర్చలు ప్రారంభించారు.

మంత్రులు ఈ సమావేశం జరుపుతుండగా వారి అధికారులు ఢిల్లీ, ఒప్పందం అమలుకు సంబంధించి కొన్ని అంశాలపై చర్చలు జరిపారు.

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ సర్వే ప్రకారం బంగ్లాదేశ్‌లోని 470000 మంది బెంగాలీయేతరులు పాకిస్తాన్ వెళ్లడానికి సంసిద్ధం తెలపగా, పాకిస్తాన్ ఇంతవరకు 90 వేలమందికి మాత్రమే అనుమతి ఇచ్చినట్టు తెలుస్తోంది.

ఏ ప్రతినిధివర్గం ప్రధాని భుట్టోతో సంప్రతిస్తోందా ? అని ఒక విలేఖరి ప్రశ్నించగా, అవునని పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శివెల్లడించారు. అయితే ప్రస్తుతం పారిస్‌లోవున్న భుట్టోతో టెలిఫోన్‌ద్వారా సంభాషణలు జరిపారా ! అన్న విషయం తెలుపడానికి ఆయన నిరాకరించారు.

ఈ త్రైపాక్షిక సమావేశం ఇంకా ఎంత కాలం కొనసాగేది తెలియలేదు. అయితే రెండు, మూడు రోజుల్లో ఐక్యరాజ్యసమితికి వెళ్లనున్న శ్రీ స్వరణ్‌సింగ్, త్రైపాక్షిక సభలో పాల్గొనేందుకు వీలుగా తమ కార్యక్రమం ఏర్పాటు చేసుకుంటున్నారు.

యుద్ధ ఖైదీల సమస్యకు రాజకీయ పరిష్కారం కనుగొనాలని మంత్రులు నిర్ణయించినట్టు తెలుస్తున్నది. 195 మంది యుద్ధ ఖైదీలపై విచారణను వదులుకోవాలని పాకిస్తాన్ పట్టువదులుతున్నట్టు తెలుస్తోంది.

# అధికారకాంగ్రెస్‌తో సంబంధం ప్రసక్తి లేదు: సంస్థా కాంగ్రెస్ తీర్మానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 : సంస్థా కాంగ్రెసు అధికార కాంగ్రెసులో సంబంధం పెట్టుకోదు ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సెక్యులరిజంకోసం పనిచేసే శక్తులతో ఐక్యత సాధనకు కృషిచేస్తుంది.

ఇక్కడ జరిగిన సంస్థా కాంగ్రెసు కార్యవర్గం సమావేశంలో పై నిర్ణయం చేశారు.

కార్యవర్గం తీర్మానం పట్ల శ్రీ కామరాజు అయిష్టతను వ్యక్తపరచలేదని పార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక్‌మెహతా అన్నారు.

పుదుచ్చేరిలో ఉభయ కాంగ్రెసుల అనుగామిన కార్యవర్గం ఆమోదించినదేనని శ్రీ కామరాజ్ అన్నారు. నిన్న నిర్ణయాన్ని టి. ఎస్. సి. సి. కి నివేదిస్తామని అంగీకరించడమా లేదా అన్నది టి. ఎస్. సి. సి. పని అని శ్రీ కామరాజ్ అన్నారు. కార్యవర్గం తీర్మానం భగ్నంచేయడానికి త్వరితంగా టి. ఎస్. సి. సి. సమావేశం ఏర్పాటు కాలేదన్నారు.

ప్రస్తుత డి. ఎం. కె. ప్రభుత్వాన్ని 1976 లో గద్దె దింపడానికి ఉభయ కాంగ్రెసుల మధ్య సహకారం అవసరమనే అభిప్రాయాన్ని శ్రీ కామరాజ్ విస్పష్టంగా తమ సహచరులకు తెలియజేశారు.

— — ०:० — —

# పర్చూరులో నూలుమిల్లు

చీరాల, ఏప్రిల్ 7 : చీరాల తాలూకా పరుచూరు వద్ద రు. 2.5 కోట్లు ఖర్చుతో ఒక సహకార నూలు మిల్లును నెలకొల్పడానికి పరుచూరు ప్రాంతం ప్రతి రైతులతో ఒక సహకార సంఘం ఏర్పడింది. ప్రతి రైతులు, సహకార సంఘాలకు సభ్యత్వం ఉంటుంది. వాటా పెట్టుబడిగా రు. 1 లక్ష ధరవతు కట్టారు. ఈ మిల్లు 1976 లో ఉత్పత్తి ప్రారంభించవచ్చు. దీనిలో 60 నుంచి 100 నెంబర్ల వరకు నూలు తయారు అవుతుంది.

శ్రీ దగ్గుపాటి వెంచురామయ్య అధ్యక్షుడుగా ప్రభుత్వం ఒక డైరెక్టర్ల బోర్డును నియమించింది. చీరాలలో ప్రస్తుతం ఒక నూలు మిల్లు ఉంది.

——०:०——

## కడప జిల్లా గ్రామం అగ్నిప్రమాదంలో ఇద్దరి మృతి

కడప, ఏప్రిల్ 7 : కడపజిల్లా రాయచోటి తాలూకా, రాయవరం గ్రామంలో గురువారం సంభవించిన ఘోరమైన అగ్నిప్రమాదంలో, ఇద్దరు మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని జిల్లా కలెక్టర్ శ్రీ సుజీత్ కుమార్ తెలిపారు.

దాదాపు 400 ఇండ్లు లేక గడ్డి వాములు దగ్ధం అయినై. నష్టం రు. 5 లక్షలపైనే వుంటుందని కలెక్టరు తెలిపారు.

అగ్నిప్రమాదం జరిగిన వూరు పెళ్లి కలెక్టరు బాధితుల కుటుంబాలకు, 100 రూపాయలు నగదుచెల్లించుటకు, ఇండ్లుకోల్పోయిన వారికి తిండి, బట్టలు సమకూర్చుటకు, ఆయన ఉత్తర్వులు చేశారు.

## రాజనారాయన్‌పై బహిష్కరణ ఉత్తర్వు

పాట్నా, ఏప్రిల్ 7 : ఉత్తరప్రదేశ్‌నుంచి మొన్నటివరకు ఇక్కడకు చేరిన ఎస్. ఎస్. పి. నాయకులు శ్రీ రాజనారాయణ్‌కు బహిష్కరణ ఉత్తర్వులు అందచేశారు. బిహార్ నిషేధపు చెలువరుకు ఢిల్లీ ఎన్నికలద్వారా విస్పష్ట పరిణామం పోలీసులు సంపారు.

## సమితి సభలకు భారత్ ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: వర్తమాన దేశాల సమస్యలను చర్చించటానికి ఏప్రిల్ 9 న ప్రారంభమయ్యే ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సమావేశంలో పాల్గొనే భారత ఉన్నతాధికార ప్రతినిధి వర్గానికి విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నాయకత్వం వహిస్తారు.

భారత ప్రతినిధి వర్గంలో కేంద్ర పెట్రోలియం మంత్రి శ్రీ బారువా, యూరప్ సమిష్టి విషణిలో భారత ప్రతినిధి శ్రీ కె. బి. లాల్, కేంద్ర వాణిజ్య, పెట్రోలియం శాఖల సీనియర్ అధికారులు సభ్యులుగా వుంటారు.

నెల రోజులు జరిగే యీ ప్రత్యేక సమావేశంలో మంత్రులు పూర్తిగా పాల్గొనక పోయినప్పటికి భారత అధికారులు మటుకు యీ సమావేశాలలో చురుకుగా పాల్గొంటారని తెలుస్తున్నది. నూనె సంక్షోభం వలన వర్తమాన దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలను యీ సమావేశం ప్రధానంగా చర్చిస్తుంది.

——०:०——

## దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీ విస్తరణ ప్రసక్తి లేదు

దుర్గాపూర్, ఏప్రిల్ 7: వనరుల కొరత దృష్ట్యా దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం విస్తరణ ప్రసక్తి లేదని కేంద్ర ప్రభుత్వ ఉక్కు, గనుల విషయాల మంత్రి శ్రీ కె. డి. మాలవియా స్పష్టం చేశారు.

అంతేకాక, ఉత్పత్తి పెరగనిదే కర్మాగారం విస్తరణ విషయం ఆలోచించడం వ్యర్థం అని కూడా ఆయన అన్నారు.

శ్రీ మాలవియా మొన్న ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగించారు.

ఉత్పత్తి తగ్గకుండా చూచేందుకు దుర్గాపూర్ కర్మాగారం ఎదుర్కొంటున్న అవరోధాలు ప్రభుత్వానికి తెలుసుననీ, వాటిని తొలగించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనీ మంత్రి వివరించారు.

# దేశ ప్రగతిని నిరోధించే చర్యలు: ప్రధాని హెచ్చరిక

పూనా, ఏప్రిల్ 7: వివిధ రాష్ట్రాలలో ప్రజాస్వామ్య పద్ధతులో ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టడానికిచేసే ప్రయత్నాలు దేశ ప్రగతికి విఘాతం కలిగించగలవని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న హెచ్చరించారు.

నిన్న సాయంత్రం ఇక్కడ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యాన ఏర్పాటైన పెద్దసభలో ప్రధాని మాట్లాడుతూ, కొందరు వ్యక్తులు, రాష్ట్రాలలో ప్రభుత్వాలను పడగొట్టి, వచ్చేఆగస్టులో రాష్ట్రపతి పదవికి జరగనున్న ఎన్నికలలోగా, ఆ రాష్ట్రాలలో కొత్తగా ఎన్నికలు జరిపేట్టు కేంద్రంపై ఒత్తిడి తెచ్చే పరిస్థితి తీసుకురావాలని వాంచిస్తున్నారనిఅన్నారు.

ప్రజలలో నెలకొన్న అసంతృప్తిని అవకాశంగా తీసుకొని ప్రజాస్వామ్య విధ్వంసకులు ప్రయత్నిస్తున్నవని శ్రీమతి గాంధి అన్నారు. కాని అటువంటి ప్రయత్నాలు ప్రజలకు శ్రేయస్కరంకావని ఆమె అన్నారు.

ఏ రాష్ట్రాలలో ఏ పార్టీ అధికారంలో వున్నా, తాను కేంద్రంలో అధికారంలో వున్నా, లేకపోయినా తనకు బాధలేదని, కాని దేశం సక్రమపథంలో పురోగమించాలన్నదే తన వాంఛ అని ఆమె పేర్కొన్నారు.

దేశంలో రాజకీయ అస్థిరత నెలకొంటే, ప్రగతినిరోధం, అభివృద్ధి పథకాలు దెబ్బతింటాయని ప్రధాని అన్నారు.

## తిరుమలలో కౌమారధారతీర్థం డాము నిర్మాణసన్నాహాలు

తిరుమల, ఏప్రిల్ 7 : ఇక్కడ కుమారధారతీర్థంపైన డాము నిర్మాణంకి ప్రాథమిక పరిశీలన జరుపు నిమిత్తం, రాష్ట్రప్రభుత్వం వద్ద, తిరుమల తిరుపతి దేవస్థానంవారు, రు. 70 వేలు డిపాజిటుచేసిపుంచారు. ఈ డాము నిర్మాణం చేయుటకు పరిశీలన జరుపుటకే పబ్లిక్ వర్క్స్ శాఖవారు ముందుగానే పద్యలు ప్రారంభించారు. ఈ విషయం నిన్న దేవస్థానం వెయిర్మన్ శ్రీ సి. అన్నారావు విలేఖరులతో మాట్లాడుతూ వెల్లడించారు.

ఈ డాముకు ఈ సంవత్సరం మేలో శంకుస్థాపన చేయుటకు, కేంద్ర నీటి పారుదల మంత్రి శ్రీ కె. సి. పంత్ అంగీకరించారని కూడా చెప్పారు.

అదేవో యీ పథకాన్ని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఆమోదించి వున్నారు. (స్వ.వి.)

## మునిసిపల్ తాత్కాలిక సిబ్బంది కొనసాగింపు

విజయవాడ, ఏప్రిల్ 7 : అయిదునుంచి 15 సంవత్సరాలుగా తాత్కాలికంగా ఉన్న పదవుల రద్దుచేస్తూ మునిసిపల్ డైరెక్టరు చేసిన ఉత్తర్వులు నిలుపుదల చేయవలసిందిగా పురపాలక శాఖ మంత్రి శ్రీ సుబ్బారాయుడు ఆదేశించినందుకు రాష్ట్ర మునిసిపల్ మినిస్టీరియల్ పనివారి సంఘం కార్యదర్శి శ్రీ కె. జె. గుప్త హర్షం వ్యక్తపరచారు.

డైరెక్టరు ఉత్తర్వు అమలు పరిచి సిబ్బందిని రిక్రూటుచేసిన మునిసిపల్ కమిషనరును తిరిగి వారిని ఉద్యోగాలలోకి తీసుకోవలసిందిగా ఆయన కోరారు. మూడు సంవత్సరాలక్రమైబడిగల తాత్కాలిక పదవుల కొనసాగించవలసిందిగా డైరెక్టరును కోరారు.

# జనసంఘ్‌వారి పోటీ ప్రసార సాధనాలు

ఉజ్జయిన్, ఏప్రిల్ 7: ఏదో రకమయిన తన స్వంత ప్రసార సాధనాన్ని నెలకొల్పుకునే సంకల్పాన్ని జనసంఘ విడనాడలేదు. పార్టీ సర్వసభ్యసమితి సమావేశంలో రాజకీయ తీర్మానం పై చర్చకు సమాధానం చెప్పుతూ డా. భాయిమహావీర్ పై విషయం చెప్పారు. పోటీ రేడియో కేంద్రాన్ని జనసంఘం ఏర్పాటు చేయదలచినట్లు లేదని ఆయన వివరించారు. ఆకాశవాణి సాకర్యాలను అధికార పార్టీ దుర్వినియోగం చేయడం పట్ల నిరసనను తెలియజేయడమేనన్నారు, అయితే అది ఎలా సవి చేసేది ఎప్పుడు ఏర్పాటయేది చెప్పలేదు.

# రక్తంతో సంతకాలు చేసిన వినతిపత్రం

పూనా, ఏప్రిల్ 7 : పటాన్‌కర్ సూత్రం ప్రాతిపదికగా మహారాష్ట్ర కర్ణాటక సరిహద్దు సమస్యను త్వరితంగా ప్రాతిపదిక కావాలని కోరుతూ రక్తంలో సంతకం చేసిన వినతిపత్రం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ రాజభవన్‌వద్ద స్వీకరించారు.

కొల్హాపూర్ సీమకృతి సమితి పక్షాన 17 మంది సభ్యుల ప్రతినిధివర్గం వినతిపత్రం సమర్పించింది.

ప్రశాంత వాతావరణం నెలకొనాలన్న ప్రధాని అభిప్రాయంతో వారు ఏకీభవించారు. సరిహద్దు ప్రాంతాలలోని మహారాష్ట్రులు ఈ అభిప్రాయాన్ని గౌరవిస్తున్నారన్నారు.

——:o:——

## ప్రధాని సభలో సర్వరాజం

పూనా, ఏప్రిల్ 7: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తున్న బహిరంగ సభలోకి సర్వరాజం రావడంతో నిన్న కొద్దిపాటిఅలజడిజరిగింది. ప్రసంగంపూర్తి కావస్తున్నసమయమది.తమవైపు వస్తున్న సర్వ రాజ్యాన్ని కొందరు ప్రేక్షకులు చూచారు. భీతావహులై లేచారు. ఒక నిమిషంలో ప్రసంగం ముగిస్తానని ప్రధాని విజ్ఞప్తి చేయగా ప్రజలు శిరసావహించారు, ఒక హెడ్ కానిస్టేబుల్ ఆ పామును సంపేసట్టు పోలీసులు తెలియజేశారు.

# కృష్ణా జిల్లాలో ఈ నెల 12 న 7 వ తరగతి లితాలు ప్రకటన

బందరు, ఏప్రిల్ 7 : కృష్ణా జిల్లాలో నిర్వహించబడిన 7 వ తరగతి కామన్ పరీక్షలకు చెందినస్పాట్‌వాల్యూయేషనుకార్యక్రమంఈనెల 2 నుంచి ప్రారంభమైనాయి. 7 నాటికి పని పూర్తవుతుందని, డిప్యూటీ జిల్లా కల జూనియర్ కళాశాలలో 30 గదుల్లో, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. సత్యనారాయణ అజమాయిషి క్రింద, గెజిటెడ్ ఇన్స్పెక్టరు శ్రీ టి. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వాల్యేషను సాగుతున్నది. ఏప్రిల్ 12 వ తేదీనాటికి పరీక్షా ఫలితాలు ప్రకటించగలమని డి. ఇ. ఓ. శ్రీ సత్యనారాయణ తెలిపారు.

600 మంది అసిస్టెంటు ఎక్జామినర్లు, 50 మంది చీఫ్ ఎక్జామినర్లు, కాంపు ఆఫీస్టెంట్సు 10, టాబ్లేటర్సు 45 మంది, తనిఖీ అధికారులు 50 వరకు ఈ పనిలో నిమగ్నమయివున్నట్లు, ఈ కేంద్రం చూచిన ఆంధ్రపత్రికి విలేకరి వ్రాస్తున్నారు. (స్వ.వి.)

# ఆంధ్రలో ప్రధాని పర్యటన : తెన్నేటి విశ్వనాథం విమర్శ

జగ్గయ్యపేట, ఏప్రిల్ 7 : ఉప ఎన్నికలు జరిగే ప్రాంతాలలో పర్యటించనని, శంకుస్థాపనలు చేయనని పార్లమెంటులో ప్రధాన మంత్రి ఇదివరలో హామీ యిచ్చారనీ, కాని ఆహామీకి భిన్నంగా శ్రీమతిగాంధిఆంధ్రలో పర్యటిస్తున్నారని శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్న రాత్రి ఇక్కడ చెప్పారు.

ధరలను తగ్గించాలంటే ప్రభుత్వము తన విధానాలను మార్చుకోవాలి, కాని వారు తమ విధానాలను మార్చుకోరు కాబట్టి ప్రభుత్వమే మారవలసి ఉన్నదనీ శ్రీ విశ్వనాథం ఇక్కడ ఎన్నికల సభలో మాట్లాడుతూ అన్నారు. ఇక్కడ జరిగే ఉప ఎన్నికలో జై ఆంధ్ర ఫ్రంట్ అభ్యర్థిని ఎన్నుకోవడం మన ధర్మం అన్నారు. శ్రీ ఇంటూరి సూరయ్య సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ జి. సి. కొండయ్య మాట్లాడుతూ ఎన్నికల నిధులు వసూలు చేసి, బ్లాక్ మార్కెటీర్లకు స్వేచ్ఛ యిచ్చారన్నారు. సోషలిస్టు నాయకుడు శ్రీ లుమ్మల చౌదరి కూడా మాట్లాడారు. శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు మాట్లాడుతూ తాము ఇక్కడ కాకాని ప్రభుతుల మృతవీరుల పేర పోటీ చేస్తున్నామన్నారు. పలువురు వక్తలు కూడా మాట్లాడారు. (స్వ. వి.)

——:o:——

## హైదరాబాద్‌లో పెళ్లికాని మహమ్మదీయ యువతుల సంఖ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 7 : పెళ్లికాకుండా ఉండి, 30 సంవత్సరాలు పైబడిన మహమ్మదీయ యువతులు హైదరాబాద్‌లో 30వేల మందికి పైగా గలరని ఒక నివేదికలో తెలిసింది.

మహమ్మద్ అజ్మదినోత్సవ సందర్భంగా ఎస్వీఐపీ మైదానంలో జరిగిన మహమ్మదీయుల సమావేశంలో శ్రీ హామిదుద్దీన్‌ఖాన్ యీ సంగతి తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ రక్షకురాలు : పి. సి. సి. అధ్యక్షుని వర్ణన

విజయవాడ, ఏప్రిల్ 7 : తండ్రి పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ ఆంధ్రప్రదేశ్ నిర్మాతకాగా, కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధి ఆంధ్రప్రదేశ్ రక్షకురాలని అభివర్ణిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణగారు ఇబ్రహీంపట్నంసభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి స్వాగతం చెప్పారు.

ఆయన తన ప్రసంగంలో ఇలా అన్నారు : "మన ప్రియతమ ప్రధాని ఈ నాడు మన మధ్య ఉండడం—అది నిజంగా మన అదృష్టం. దీనికొక ప్రత్యేకమైన అర్థం ఉంది. ఒక నవశకారంభానికి అక్షరాలా యిదొక చిహ్నం. రెండు వారాల క్రితం అడుగుపెట్టిన ఆనంద ఉగాది ఎన్నో హామీలతో, మరెన్నో క్రియాశీల కార్యక్రమాలతో ఫలప్రదం చేయనున్న యింకెన్నో ప్రగతి లక్ష్యాలతో నూతన సంవత్సర ప్రాంగణంలో పాదం మోపింది. అందుకే యీ నాటి ప్రధాని రాకకు ఒక ప్రత్యేకతా, ఒక అర్థమూ ఉన్నాయి. ఈ కొత్త సంవత్సరంలోనే మనం అరు అంశాల పథకాన్ని చిత్తశుద్ధితో అమలు పరచడానికి తీవ్రంగా కృషిచేసి, సమైక్యతా పాస్థాలను బలపరిచి, ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శ రాష్ట్రంగా తీర్చి దిద్దాలనుకుంటున్నాం.

ప్రస్తుత పరిస్థితులలో ప్రధాని ఆంధ్రప్రదేశ్ పర్యటనకు అత్యంత ప్రాముఖ్యం ఉన్నది. మనందరికీ అత్యంత ఆప్తులూ, యిష్టులూ అయిన శ్రీ జలగం వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర రథ సారథ్యభారాన్ని వహించిన శుభతరుణంలో ప్రధాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విచ్చేస్తున్నారు. వెంగళరావుగారి పటిష్టమైన నాయకత్వమూ, సమైక్యత భావమూ, విశాల దృక్పథమూ రాష్ట్రానికి ఒక ప్రగతి మార్గాన్ని నిర్దేశించాయి. మనందరిలో ఒక నూతన విశ్వాసాన్ని కల్పించాయి. వారి పటిష్టనాయకత్వమైన నాయకత్వంలో ప్రధాని ఆశీస్సులతో ఎటువంటి తొట్రుపాటు లేకుండా భవిష్యత్తులోకి పురోగమిస్తున్నాం.

"హృదయపూర్వక స్వాగతానికి ప్రధాని అన్ని విధాల అర్హురాలు. వారి తండ్రిగారైన పూజ్య జవహర్‌లాల్ నెహ్రూజీని ఆంధ్రప్రదేశ్ నిర్మాతగా అభివర్ణించడం నబబని నా ఉద్దేశం. ఎందుకంటే 1953లో ఒక సరికొత్త సాహస రాష్ట్రం ఆవిర్భవించడంలోనూ తదనంతరం 1956లో విశాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడడంలోనూ ఆయన అత్యంత కీలకమైన పాత్ర వహించారు. ఆ తండ్రిగారి అడుగుజాడల్లోనే ఆమె కూడా నడచి, తండ్రికి తగ్గ కుమార్తె అనిపించుకుని ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ప్రముఖపాత్ర వహించారు. 1969లో ఒకసారి 1972లో మరోసారి రాష్ట్ర సమగ్రతకు ముప్పువాటిల్లిన సందర్భంలో దీని సమగ్రతనూ, సమైక్యతనూ పరిరక్షించడానికి ఎలాంటి అంతరాయమూ కలుగకుండా జాగ్రత్త వహించి, ఆంధ్రప్రదేశ్ ప్రజల్ని ఏకచ్ఛత్రాధిపత్యం క్రింద ఏకత్రాటి మీద నిలిపిన ఘనత ఆమెకే దక్కింది. అందుచేత తండ్రిని 'ఆంధ్రప్రదేశ్ నిర్మాతగా' అభివర్ణిస్తే ఈ కూతురును'ఆంధ్రప్రదేశ్ రక్షకురాలని పేర్కొనవచ్చును.

ఐశ్వర్య విలసితమైన భవిష్యత్తులోకి మనల్ని నడిపించే దిశగ సంచర్ష ప్రణాళికా ప్రాంగణంలో యీ నాడు మనం ఉన్నాం. విస్తృతంగా వనరులు, సమృద్ధిగా శక్తి సామర్థ్యాలు ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకంగా నిరుద్యోగాన్ని, వెనుకబడినతనాన్నిపరిష్కరించడానికై శీఘ్ర పారిశ్రామికీకరణకు శ్రీకారము చుట్టింది. ఈ బృహత్తర కృషిలో కేంద్ర ప్రభుత్వ సహకారం సత్వరం మనకు కావాలి. పీటబ్లిటీని మించి మన ప్రధాని నైతిక మద్దతు ఆశీస్సులు మనకు ఉండాలి. మన రాష్ట్రాన్ని పారిశ్రామికీకరణ చేసే కృషిలోనూ, ఐశ్వర్యవంతం చేసే కృషిలోనూ తనమద్దతు తప్పక ఉంటుందని ప్రధాని సూచించనుకూడా

( మిగాత 2వ పేజీలో )

## జై ఆంధ్ర ఫ్రంట్ నాయకుల నిర్బంధం

విజయవాడ, ఏప్రిల్ 7: ఉయ్యూరు నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్‌గా శాసనసభకు పోటీ చేస్తున్న శ్రీ నిమ్మగడ్డ శామ్యూల్‌సు, జైఆంధ్రఫ్రంట్‌కు చెందిన శ్రీ ఎం. వి. రామమూర్తి, డాక్టర్ ఎం. వి. రామారావులను, శ్రీ జాఫర్‌షరీఫ్ (జైఆంధ్ర యూత్ ఫ్రంట్) శ్రీ టి. మురహరిరావు, శ్రీ టి. కె. టిపిర్‌చంద్రపాల్ (ఎస్. ఎస్. పి.) డాక్టర్ కె. వె, సత్యనారాయణ, శ్రీ మహమ్మద్ గౌస్, శ్రీ బి. ఎస్. రామచంద్రరావు (జనసంఘ్) శ్రీ మల్లాది కృష్ణయ్య, డాక్టర్ యు. వెంకటరత్నంలను నిన్న రాత్రి పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

నేడు ప్రధాని పర్యటన సందర్భంగా మరింత జాగ్రత్త కోసం వీరిని నిర్బంధంలోకి తీసుకున్నట్లు తెలుస్తున్నది.

## గున్న ఏనుగుచే ప్రారంభోత్సవం

చంగల్పట్టు, ఏప్రిల్ 7 : స్థానిక మున్సిపల్ స్టేడియంలో 12 సంవత్సరాలలోపు బాలుర ఫుట్‌బాల్ టోర్నమెంటుకు ఏనుగు గున్న ప్రారంభోత్సవం చేసింది.

ఈ పిల్లఏనుగు పేరు వేలాయుధన్. దీనిని సుందరంగా అలంకరించారు. ఊరేగింపుగా స్టేడియంకు తీసుకువచ్చారు. పెద్దమంది ప్రేక్షకుల సమక్షంలో ఆ పిల్లఏనుగు ఒక బంతిని గాలిలోకి ఎత్తుగా విసిరింది. బంతి గోలు కర్రకు తగిలేటట్టు కాలితో తన్నింది. ఆ విధంగా ఈ ఆటలకు అది ప్రారంభోత్సవం చేసింది,

## భారత్‌లో నూనె ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 : భారత్‌లో నూనె ఉత్పత్తి అయిదవ పంచవర్ష ప్రణాళిక చివరకు సాలుకు 114 లక్షల 20 వేల టన్నులకు చేరగలదని పెట్రోలియం శాఖ వారి అంచనా. ఇందులో 84లక్షల 20 వేల టన్నులు పబ్లిక్‌రంగంలోను 30 లక్షల టన్నులు ప్రయివేటు రంగంలోను ఉత్పత్తి అవుతుంది.

## కారు సైలెన్సర్లలో బియ్యం దొంగరవాణా

మద్రాసు, ఏప్రిల్ 7: మోటారు కార్లకు చెందిన 28 సైలెన్సర్లలో బియ్యాన్ని నింపి కారు విడి భాగాల పేరుతో వాటిని కేరళకు రవాణా చేయబోతుండగా పోలీసు శాఖలోని అపోర విభాగం వారు కోయంబత్తూరులోని ఒక లారీ బుకింగ్‌కార్యాలయంలో వాటిని ఎత్తివరచుకొన్నారు. కేరళకు చెందిన ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. సైలెన్సర్లలో 300 కిలోల బియ్యం వున్నాయి.

శ్రీలంకనుంచి మూడు ప్లాస్టిక్ పడవలలో 35 వేల రూపాయల విలువయిన బంగారం తదితర వస్తువులను భారతకు దొంగతనంగా రవాణా చేస్తుండగా కస్టమ్స్ అధికారులు రామేశ్వరం తీరంలో ఆ పడవలను పట్టుకొన్నారు. శ్రీలంక జాతీయులు ముగ్గురిని అరెస్టు చేశారు.

## ప్రధాని సభలో కప్పల సంచి

పూనా, ఏప్రిల్ 7: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సభకు ఏర్పాటైన టెన్‌కోర్సు ఆవరణలో కప్పలతో నిండివున్న రెండు సంచులను పోలీసులు ముందుగా పట్టుకున్నారు. ఈ సంచుల మూతులు కట్టి లేవు. వీనిలో పాములు వుంటాయని పోలీసులు అనుమానించారు. వెంటనే ఆ సంచుల మూతులు బిగించారు. సభ అనంతరం ఆ సంచుల మూతులు విప్పడంతో వానిలోని కప్పలు ఆటూ ఇటూ దుమకడంతో పోలీసులు నివ్వెరపోయారు.

ఒక సీనియర్ పోలీసు అధికారి నేడీ విషయాన్ని విలేకరులకు తెలియజేస్తూ పాములను పదిలి లేదా టపాకాయలు ప్రేల్చి ప్రధాని సభను భగ్నం చేయాలన్న యోచనలు కలవన్ని సమాచారం పోలీసులకు తెలిసిందని అందుపల్లనే తాము జాగ్రత్త పడ్డామన్నారు.

అయినా ప్రధాని ప్రసంగం ముగిస్తూ వుండగా, ఒక పాము సభవైపు రావడం, దానిని చూచి సభికులు కలవరపాటు చెందడం వెంటనే ఒక పోలీసు దానిని చంపివేయడం జరిగింది.

## గుంటూరు నర్సింగ్ విద్యార్థుల ప్రదర్శన

గుంటూరు, ఏప్రిల్ 7: గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి చెందిన నర్సింగ్ విద్యార్థులు నిన్న మూడు గంటలు సమ్మె చేసి, తమ కష్ట నిష్ఠూరాల పరిష్కారం కోసం నినాదాలు చేస్తూ ఆసుపత్రి గేటు వద్ద ప్రదర్శన జరిపారు.

నర్సింగ్ విద్యార్థుల సంఘం అధ్యక్షురాలు లలితాదేవి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరభద్రరెడ్డికి ఒక వినతిపత్రం సమర్పిస్తూ, చాలా కాలం క్రిందట నిర్ణయించబడినతమ భత్యాలను పెంచాలని, తప్పిపోయిన సబ్జెక్టుల లో పరీక్షకు కూర్చోవడానికి అనుమతించి కాలం వృధా కాకుండా చూడాలని, ఉపాధి అవకాశాలను పెంచాలని విజ్ఞప్తి చేశారు. (స్వ.వి)

——:o:——

## పిడుగుపాటుకు వృద్ధుని మరణం

త్రిచూర్, ఏప్రిల్ 7 : మర్రిచెట్ అనే చోట పిడుగుపడి 75 సంవత్సరాల వృద్ధుడు మరణించాడు. ఒక ఫ్యాక్టరీ కూలీ కూడా గాయపడ్డాడు.

## ఎల్ ఐ. సి అధికారి కాలధర్మం

రాజమండ్రి, ఏప్రిల్ 7 : ఎల్. ఐ. సి. డెవలప్‌మెంట్‌ఆఫీసర్ శ్రీ మహేశ్వర్ వెంకట రామయ్య స్వల్ప అస్వస్థత అనంతరం నిన్న కాకినాడలో కాలధర్మం చెందారు. ఆయనకు భార్య 10 మంది కుమారులు, నల్గురు కుమార్తెలు ఉన్నారు. (స్వ. వి)

## నర్సారావుపేటలో క్లబ్‌పై దాడి

నర్సారావుపేట, ఏప్రిల్ 7 : గుంటూరు జిల్లా ప్రొహిబిషనరీ ఎం. ఎస్. పి. గారు రహస్య ప్రత్యేక సిబ్బందితో వచ్చి యిక్కడ లైసెన్సు లేని క్లబ్‌పై దాడి జరిపి 19 మందిని అదుపులో తీసుకున్నారు. కొంత సొమ్మును కూడ స్వాధీనపరచుకున్నారు. కేసు నమోదు చేశారు.


వధువు కావలెను

సంపన్న కుటుంబములకు చెందిన చీరాల సం. ఐ హిందూ యువకునకు 27 సం. రాలు హిందూ వధువు కావలెను. రెండవ వివాహములనను పరవాలేదు. వివరములకు BOX NO.1172 C/o ఆంధ్రపత్రిక విజయ

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ముషీరాబాద్, హైదరాబాద్

### టెండరు నోటీసు

హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరములలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు చెందిన బస్ షెల్టర్ల మీద 1—5—1974 నుండి మూడు సంవత్సరముల కాలము ప్రదర్శించేందుకు ప్రకటనలను సేకరించేందుకు ప్రఖ్యాత పబ్లిసిటి ఏజన్సీలు/సంస్థలనుండి నిర్ణీత ఫారములలో సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. షెల్టర్ల నమూనా సంఖ్య 75.

టెండరు ఫారములకు ఒక్కొక్కటికి రు. 10 వంతున చెల్లించి డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్), ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ముషీరాబాద్, హైదరాబాద్—500020 వారినుండి పొందవచ్చును. పూర్తి చేసిన టెండరుతోబాటుగా రు. 5000 లకు ధరావతు నిమిత్తము నగదుగా చెల్లించి నకరు రసీదును లేదా చీప్ అకౌంట్స్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వారి పేర్న డ్రా చేసిన బ్యాంకు డ్రాఫ్టును గాని జతపర్చి డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) వారికి 20—4—1974 తేది మ. 12 గంటలలోపు అందునట్లు పంపవలెను. సదరు టెండర్లు అదే రోజు మ. 2.30 గంటలకు హాజరైన టెండర్లర్ల లేక వారి ప్రతినిధుల సమక్షంలో తెరచెదరు. ఇతర వివరములను డిప్యూటీ జనరల్‌మేనేజర్ (ఆపరేషన్స్) వారినుండి తెలుసుకొనవచ్చును.

(సం.) అజిత్‌సింగ్,
వైస్ చేర్మన్ అండ్ జనరల్ మేనేజర్.

## ఆంధ్రా యూనివర్సిటి – నోటిఫికేషన్

ఈ క్రింద తెలిపిన పరీక్షలు వానికెదురుగా తెలిపిన తేదీలలో ప్రారంభము కాగలవు. ఈ పరీక్షలకు హాజరుగుటకు దరకాస్తు చేసిన అభ్యర్థులు, ఆయా పరీక్షల ప్రారంభమునకు ఐదు రోజులు ముందుగా వారు ఎన్నుకొన్న పరీక్ష కేంద్రమునకు వెళ్లి తగిన గుర్తింపు పత్రములు చూపి సదరు కేంద్రముల చీఫ్ సూపరింటెండెంట్‌ల నుండి తమ హాల్‌టిక్కెట్లను, టైమ్ టేబుల్ కాపీలను పొందవలెను. టైమ్‌టేబుల్ కాపీలు పంపమనివచ్చే అభ్యర్థనలను రిజిస్ట్రార్ వారి ఆఫీసులో పరిశీలించరు. కాని ఆంధ్రప్రదేశ్‌కు వెలుపలనున్న అభ్యర్థులు మాత్రం పరీక్షలు ప్రారంభమునకు 15 రోజులు ముందుగా స్వంత చిరునామావారి, స్టాంపులు అంటించిన కవరును పంపి టైమ్‌టేబుల్ కాపీలు పొందవచ్చును.

| పరీక్ష | ప్రారంభమయ్యే తేది |
|---|---|
| 1. మెట్రిక్‌లేషన్ (ఎస్‌ఆర్&ఒ ఆర్).... | 6 మే 1974 |
| 2. ప్రీ—యూనివర్సిటి.... | 6 మే 1974 |
| 3. బి. ఏ., బి. ఎస్ సి., బి. కామ్ (న్యూస్కీము).... (మూడవ సంవత్సరాంతమున) | 20 మే 1974 |
| 4. బి. ఏ., బి. ఎస్ సి, బి. కామ్, (న్యూస్కీము) I&II సంవత్సరాంతమున.... | 29 మే 1974 |
| 5. బి. ఏ., బి. ఎస్ సి., బి. కామ్ (ఎం. ఆర్. మూడవ సంవత్సరం).... | 20 మే 1974 |
| బి. ఏ, బి. ఎస్‌సి, బి. కామ్ (ఎం. ఆర్) II వ సంవత్సరం.... | 29 మే 1974 |
| 6. వోరియంటల్ టైటిల్స్—మ్యూజిక్‌లోడిప్లామోతో సహా.... | 20 మే 1974 |

ఫైనల్ సంవత్సరం బి. ఎస్‌సి. (న్యూస్కీము) అభ్యర్థులకు ప్రాక్టికల్ పరీక్షలు 20 ఏప్రిల్ 1974 నుండి ప్రారంభము కాగలవు.

యూనివర్సిటిఆఫీసు,
వాల్తేరు.

(సం.) సి హెచ్. శ్రీరామమూర్తి,
కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్

## సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

### టెండరు నోటీసు

యీ క్రింద తెలిపిన పనులకు పి డబ్ల్యు డి రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి మరియు ప్రఖ్యాత సంస్థలనుండి సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకపుదారునిచే కోరబడుచున్నవి.

| | పని పేరు | సమారు విలువ | ధరావతు (పనివిలువ నందు2%) | టెండరు ఫారము ఖరీదు | పూర్తిచేయు వలసినకాలం |
|---|---|---|---|---|---|
| | | రు. | రు. | రు. | |
| 1. | రామగుండం, గోదావరి ఖని జి డి కె. 8, 8ఏ, 9ఇన్‌క్లయిన్ వద్ద బంకర్ రోడ్లునేయుట, జి డి కె నెం. 8 నుండి9 ఇన్‌క్లయిన్ వరకు వాటర్ బవుండ్ మెకాడమ్ రోడ్ వేయుట, ట్రాన్ (డ్రెయినేజి వర్క్స్) | 353000 | 7060 | 10 | పనిఅప్పజెప్పిన తేదీనుండి 9 నెలలు |
| 2. | రామగుండం, జి డి కె నెం. 8ఏ ఇన్‌క్లయిన్ వద్ద ఆర్.సి.సి. జంట్రినిర్మాణము,బాంక్‌హెడ్‌ను పాడిగించుట వగైరా పనులు | 157000 | 3140 | 10 | —డిటో— |
| 3. | —డిటో— రామగుండం జి డి కె నెం. 9 ఇన్‌క్లయిన్‌వద్ద | 157000 | 3140 | 10 | —డిటో— |
| 4. | —డిటో— రామగుండం, జి డి కె నెం 9ఏ ఇన్‌క్లయిన్‌వద్ద | 157000 | 3140 | 10 | —డిటో— |
| 5. | బెల్లంపల్లి, బోయిపల్లిసమీపం లో ఇన్‌క్లయిన్ వద్దమానవరి వాల్సు, ఆర్.సి.సి. స్లాబ్ లేక సి. సి. ఆర్చ్‌డ్ రూప్ వగైరా నిర్మాణ పనులు | 157000 | 3140 | 10 | పనిఅప్పజెప్పిన తేదీనుండి 6 నెలలు |
| 6. | — డిటో— డిటో—బెల్లంపల్లి, సోమగుండం నెం. 1-ఏ ఇన్‌క్లయిన్ వద్ద | 155000 | 3100 | 10 | —డిటో— |
| 7. | —డిటో — డిటో — రామకృష్ణాపూర్, రవీంద్ర ఖని నెం. 5 ఇన్‌క్లయిన్‌వద్ద | 166000 | 3320 | 10 | —డిటో— |

1. టెండరు ఫారములు 22—4—1974 తేది సా.4 గంటలవరకు విక్రయించబడును.
2. టెండర్లు 23—4—1974 సా. 5 గంటలవరకు స్వీకరించబడును.
3. టెండర్లు 27—4—1974 మధ్యాహ్నం 12 గంటలకు తెరువబడును.
4. టెండరు ఫారములు షెడ్యూల్సు ఆఫ్ క్వాంటిటీస్, స్పెసిఫికేషన్‌లను అకౌంట్స్ ఆఫీసర్ (III), సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,కొత్తగూడెం కాలరీస్(పోస్ట్), వారి ఆఫీసు నందు లేక డి ప్యూటీ జనరల్‌మేనేజరు, ఎస్.సి. కంపెనీ లిమిటెడ్, బెల్లంపల్లి (పోస్టు) వారి ఆఫీసులోను లేక డి ప్యూటీ జనరల్ మేనేజరు, ఎస్. సి. కంపెనీ లిమిటెడ్, రామగుండం డివిజన్, గోదావరి ఖని (పోస్టు) వారి ఆఫీసునందు అన్ని పని రోజులలోను ఉదయం 9 గంటలనుండి సాయంత్రము 4 గంటలవరకు ఆయాపనులకెదురుగాతెలిపిన ఖరీదు చెల్లించి పొందవచ్చును.
5. ఫారము డబ్బును అకౌంట్స్ ఆఫీసర్ (III) కొత్తగూడెం కాలరీస్ వారి ఆఫీసులోనూ లేక డి ప్యూటీ జనరల్ మేనేజర్, బెల్లంపల్లి లేక డిప్యూటి జనరల్ మేనేజర్, రామగుండంవివిజన్స్, గోదావరిఖని (పోస్టు)వారి ఆఫీసులలో రొఖముగాగాని లేక గవర్నమెంటు సెక్యూరిటీల రూపములో గాని చెల్లించవచ్చును. గవర్నమెంటు సెక్యూరిటీలు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పేరున క్రమంగా ఎండార్స్ చేయవలెను. ధరావతు చెల్లించినట్లు రశీదునుగాని లేక సెక్యూరిటీల రసీదునుగాని టెండరుకు అర్హత జతపరచి ఆ విషయమును టెండర్లు ఉంచిన సీలు కవరులోనూ తప్పకుండా వ్రాయవలెను. ఆ విధంగా లేని టెండర్లు చెల్లుబాటు కావు. పెండింగులోనున్న బిల్లులు ధరావతు క్రింద జమురుచుకొనమని అభ్యర్థనలు పరిశీలింపబడవు.
6. ఏ కారణము చెప్పకుండా ఏ టెండరునైనను లేక అన్ని టెండర్లను పూర్తిగా లేక పాక్షికంగా అంగీకరించుటకు లేక నిరాకరించుటకు యీక్రింది సంతకపుదారునికి హక్కుగలదు.
7. టెండరు షెడ్యూల్సుకు జరుగరిచిన రివిజన్స్‌నేషన్‌ఫారమును నింపి, టెండరుతోబాటుగా పంపే కంట్రాక్టర్లు సింగరేణికాలరీస్ కంపెనీలిమిటెడ్ వద్ద నమోదుచేయించుకోవలెను.

జనరల్ మేనేజర్,
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
కొత్తగూడెం కాలరీస్ పోస్ట్, ఖమ్మం జిల్లా,ఆం.ప్ర

తే. 24—3—1974.

## పేరుభొట్లపాలెం మిట్టత్రవ్వకం కేసు: శ్రీ కురేషి సాక్ష్యం

("ఆంధ్రపత్రిక" పత్రినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 6 : పేరుబొట్లపాలెం మిట్టత్రవ్వకం పనికి చీఫ్ ఇంజనీరు టెండర్లు పిలవటానికి, అనుమతించేందుకు అనవసరమైన వేగిరపాటు జరిగినట్లు తాను భావించటంలేదని అప్పుడు పి. డబ్లియు. డి. శాఖలో, సంయుక్త కార్యదర్శిగా వున్నకురేషి, ఆ వ్యవహారం దర్యాప్తు చేస్తున్న న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి సంఘం ముందు తెలియచేశారు.

దర్యాప్తు సంఘం ముందు శ్రీ కురేషి మొన్న నాల్గవ తేదీన సాక్ష్యం ఇచ్చారు. శ్రీ కురేషి ప్రస్తుతం పునరావాసశాఖ కమిషనరుగాను, రెవిన్యూ శాఖ ఎక్స్—అఫీషియో కార్యదర్శిగానూ వుంటున్నారు. 1971 జులై 27వ తేదీనుండి 1973 ఆగస్టు 16 వ తేదీవరకు తాను పి. డబ్లియు. డి. సంయుక్త కార్యదర్శిగా వున్నట్లు శ్రీ కురేషి తెలియజేశారు.

కమిషనుముందు మొన్న నాల్గవ తేదీన శ్రీ కురేషి వివరణపూర్తి అయింది.

"30—6—73 వ తేదీ కార్యదర్శి (శ్రీ గంగోపాధ్యాయ) నాకు ఒకనోట్ పంపి నాగార్జునసాగర్ కుడికాల్వ పెండింగ్ పనులపై పర్యావలోకనం చేయుమని కోరారు. ఈ సందర్భంలో ఆదేశం ఏమీలేదు. ప్రాజెక్టు కమిటీ ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నందున, కార్యదర్శి పంపిన నోట్స్‌లో నాకు ప్రత్యేకత ఏమీ కన్పించలేదు. చీఫ్ ఇంజినీర్ టెండర్లు పిలువటానికి అనుమతి ఇవ్వటానికి అనవసరమయిన వేగిరపాటు జరిగినట్లు భావించటంలేదు. 30—6—71 న జరిగిన నిర్ణయాల దృష్ట్యా, టెండర్లు పిలిచే అధికారం చీఫ్ ఇంజనీర్‌కి వుంది. బహుశా యీ సందర్భంలో కొన్ని షరతులు విధించనున్న దృష్ట్యా, ఆయన అనుమతికోసం టెండర్లు ఫైలు పంపారు.

"సామాన్యంగా ఆర్థిక సలహాదారు సలహాలు, ప్రత్యేక కారణాలు ఘంటె తప్ప, అమోదించబడుతాయి. నిబంధనల ననుసరించి, ఫైలు సరాసరి మంత్రికి పంపే అధికారం నాకు ఉంది. చీఫ్ ఇంజనీర్ టెండర్లు పిలువటానికి చేసిన ప్రతిపాదనలకి కార్యదర్శి ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు.

22—10—71 న జరిగిననమావేశానికి చీఫ్ ఇంజనీర్, ఆర్థిక సలహాదారు, పి. డబ్లు. యు. డి. కార్యదర్శి నేను హాజరయ్యారు. పేరుభొట్లపాలెం మిట్ట త్రవ్వకం పని కొనసాగించటానికి, కార్యదర్శి సుముఖంగాలేరు. అయితే ఆ పని వాయిదా వేయటంవల్ల ప్రభుత్వానికి నష్టం వస్తుందని చీఫ్ ఇంజనీరు చెప్పారు. ఆ సమావేశంలో ఇదొక్కటే జీదాబి ప్రాయం.

"23—10—71 కార్యదర్శి తయారు చేసిన నోటు వ్యక్తిగతమయినది.

22—10—71 సమావేశంనిర్ణయాలను ఆనోటు వ్యక్తం చేయదు.

"22—11—71సమావేశానికిఇరిగేషన్ మంత్రి అధ్యక్షత వహించారు. చీఫ్ ఇంజనీరు, ఆర్థిక సలహాదారు నేను అవసరమయిన ఫైళ్లతోను, సిబ్బందితోను హాజరయ్యాము. ఈ సమావేశంలో పేరుభొట్లపాలెం మిట్ట త్రవ్వకానికి సంబంధించిన టెండరు ఫైలు కూడా వుంది, వివిధ సంవత్సరాలకు రు. 210 లక్షల ఏవిధంగా కేటాయించాలో కార్యదర్శి రూపొందించారు. పేరుభొట్లపాలెం మిట్ట త్రవ్వకానికి సంబంధించి కార్యదర్శి ఎట్టి అభ్యంతరాలూ చెప్పినట్లుగా నాకు జ్ఞాపకం లేదు.

22—11—71 సమావేశం మంత్రి కోరికపై ఏర్పాటు చేయబడిందని, చీఫ్ యింజనీర్‌తో బాటు ఆయన సిబ్బంది ఎవరు వచ్చింది గుర్తు లేదని శ్రీ కురేషి చీఫ్‌యింజనీర్ న్యాయవాది భాస్కరరావు ప్రశ్నకు బదులు చెప్పారు. ఆ సమావేశంలో టెండర్లు పిలిచే విషయం కార్యదర్శి ఎట్టి అభిప్రాయం తెలుపలేదన్నారు. 22—10—71 సమావేశంలో కూడా టెండర్లు గురించి కార్యదర్శికి తెలుసునని మంత్రిలో అంగీకరించడం కంటే కార్యదర్శికి వేరు మార్గం లేదని శ్రీ కురేషి తెలిపారు.

ఆర్థికవరమైన విధానాలకు సంబంధించిన ఫైళ్లు వివిధ శాఖల కు సర్క్యులేషన్ లకు పంపబడుతాయని సుప్రీం కన్‌స్ట్రక్షన్ కంపెనీ తరపు న్యాయవాది శ్రీ బాలముకుంద రెడ్డి అడిగిన ప్రశ్నకు శ్రీ కురేషి బదులు చెప్పారు.

న్యాయమూర్తి శ్రీ కుప్పుస్వామి అడిగిన కొన్ని ప్రశ్నలకు శ్రీ కురేషి యిలా సమాధానమిచ్చారు.

"18—8—71 న కార్యదర్శి పంపిన నోట్ నేను చూశాను. నాగార్జునసాగర్ కుడి కాలువకు సంబంధించి సమగ్ర నివేదిక పంపమని కార్యదర్శి చీఫ్ యింజనీర్‌ను కోరారు. 1—7—71 డి. ఓ. ఉత్తరం నేను చూడక పోయినా సంగతులు తెలుసు.

"నేను దాఖలు చేసిన ప్రకటనలో పర్యావలోకనం అంటే కార్యదర్శి యేమిటో స్పష్టముగా లేదని పేర్కొన్నారు. ఆయనను నేను అడుగలేదు. ఆచారం నిబంధనల ననుసరించి సంయుక్త కార్యదర్శి ఫైలును సరాసరి మంత్రికి పంపవచ్చు. అటువంటి నిబంధనలు లేనప్పుడు విజ్ఞతతో వ్యవహరించవచ్చు.

ప్రాముఖ్యత సందర్భం లేనందున ఫైలు కార్యదర్శికి పంపలేదని శ్రీ కురేషి చెప్పారు ప్రాముఖ్యత సందర్భం లేనప్పుడు సరాసరి మంత్రికి మాత్రం ఎందుకు పంపారని న్యాయమూర్తి అడుగగా శ్రీ కురేషి యిలా సమాధానం చెప్పలేకు.

"పని వెంటనే ప్రారంభించాని వాయిదా వేస్తే నష్టం వస్తుందని చీఫ్‌ఇంజనీరు అర్థిక సలహాదారు ఆందోళన వ్యక్తంచేశారు. కార్యదర్శి ఉద్దేశమున నేను ఎట్టి అభిప్రాయం వ్యక్తం చేయలేదు. చీఫ్ యింజనీరు ఆర్థిక సలహాదారు వెలిబుచ్చిన అభిప్రాయంతో ఇరిగేషన్ మంత్రి అంగీకరించారు. అధికారుల అభిప్రాయం లోపించేసే హక్కు మంత్రికి వుంటుంది. ఈ విషయంలో ఆర్థిక ప్రణాళిక మంత్రిత్వ శాఖల ఆమోదం అవసరం లేదు.

"6—11—71 న చీఫ్ యింజనీరు నుండి నాకు టెండర్లు అందాయి. నిధుల స్థితి చూసుకుంటూ ఆర్థిక సలహాదారు పరిశీలించాలని నేను వ్రాశాను. ఆర్థిక పరిస్థితి పర్యావలోకనం జరిగేవరకు యీ ఫైలు నిలుపుదల చేయాలని 22.11.71 న వ్రాశాను. 22.11.71 ఫైలు ఇరిగేషన్ మంత్రికి పంపాను. ఈ ఫైలు త్రిప్రవద్దని కార్యదర్శినుండి నాకు ఆదేశం ఏమీ లేదు. 7—1—72 న మంత్రినుండి నాకు టెలిఫోన్ వచ్చింది. చీఫ్ యింజనీరు ఆర్థిక సలహాదారుల అభిప్రాయం లోనూ, మరికొన్ని తమ వివరాలలోనూ కలిపి ఫైలును పంపమని ఇరిగేషన్ మంత్రి అడిగారు. సవరించబడిన అంచనాలు ఆమోదించబడక పోవడం వల్లనూ కార్యదర్శి నగరంలో లేనందున నేను ఫైలు మంత్రికి పంపలేదు. సవరించిన అంచనాలు అందకుండాను, మంత్రి సమావేశం మినిట్స్‌లో వున్నదున్నట్లుగా ఫైలు పంపవచ్చునా? అని నేను ప్రభుత్వ ఉత్తర్వు అడిగాను అని శ్రీ కురేషి తమ న్యాయవాది శ్రీ అయ్యపురెడ్డి ప్రశ్నకు బదులు చెప్పారు.

న్యాయమూర్తి వేసిన ప్రశ్నకు శ్రీ కురేషి సమాధానం చెబుతూ విధానం ప్రాముఖ్యత వున్న ఫైళ్ళు మంత్రికి పంపుతానని శ్రీ కురేషి అన్నారు. ప్రాముఖ్యత లేని దానిలో విధానం ఏమి యిమిడి వుంటుందని న్యాయమూర్తి ప్రశ్నించారు.

టెండరు ఫైలు కార్యదర్శి ద్వారా మంత్రికి పంపాలని భావించలేదని శ్రీ కురేషి చెప్పారు. టెండర్ పిలువడానికి చీఫ్ యింజనీర్‌కు ప్రభుత్వం (అంటే మంత్రి) అనుమతి యిచ్చవలసి వుందని ఆయన చెప్పారు. మంత్రి అనుమతి యిచ్చినందువల్ల అది కార్యదర్శికి పంపడం అనవసరమని అనుకున్నామని శ్రీ కురేషి చెప్పారు.

టెండర్ ఫైలు సత్వరంగా ఎందుకు పూర్తి చేయాలో మంత్రి కారణాలు తెలుపలేదన్నారు. ఆయన యింకా యిలా అన్నారు:

"8—11—71 న నిధుల స్థితి గురించి తేలేవరకు ఫైలు అట్టే పెట్టమని చెప్పాను ఆర్థిక సలహాదారు పరిశీలించ తగునని పేర్కొన్నారు. ఆర్థిక సలహాదారు పరిశీలిస్తే నాకు అభ్యంతరం లేదు. ఆర్థిక స్థితి ఎట్లావున్నా పని కొనసాగించడానికి ప్రభుత్వం నిర్ణయించుకున్నందున సమీక్ష అర్థరహితమని నేను భావించాను. టెండర్లు పిలవడం ప్రాథమిక చర్యగా భావించాను."

అనంతరం వివరణ ఏప్రిల్ 9 వ తేదీకి వాయిదా పడింది.

## హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కృష్ణమూర్తి మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 7: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. బి. కృష్ణమూర్తి మొన్న ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు 55 ఏండ్లు. ఆయనకు భార్య, ఆరుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

శ్రీ కృష్ణమూర్తి 1944లో మద్రాసు హైకోర్టులో న్యాయవాదవృత్తి ప్రారంభించారు. అడ్వొకేటు జనరల్ శ్రీ పి. రామచంద్రారెడ్డి శ్రీ కృష్ణమూర్తి మృతి పట్ల సంతాపం వ్యక్తపరిచారు. శ్రీ కృష్ణమూర్తి మృతికి సంతాపం తెలుపుతూ హైకోర్టు న్యాయవాదులసంఘం ఒక తీర్మానం చేసింది.

—:o:—

## వజీర్‌సుల్తాన్ టుబాకో కంపెనీ పనివారి సంఘం

హైదరాబాద్, ఏప్రిల్ 7 : వజీర్ సుల్తాన్ టుబాకో కంపెనీ పనివారి సంఘం వార్షిక సమావేశం యిటీవల జరిగింది. 1974 సంవత్సరానికి ఈ దిగువ కార్యవర్గం ఎన్నికయింది.

శ్రీ బదరీవిశాల్‌పిట్టీ అధ్యక్షులు, శ్రీ పి. రామమోహనరావు ప్రధాన ఉపాధ్యక్షులు, శ్రీ జి. బి. రాములు ఉపాధ్యక్షులు, శ్రీ ఎస్. కరిముద్దీన్ ప్రధాన కార్యదర్శి, శ్రీ ఎస్.ఎ కోశాధికారి.

— — — :o: — — —

## గిరిజన ప్రాంతాలలో సంకరజొన్న సాగు

భద్రాచలం, ఏప్రిల్ 7 : వచ్చే బడ్జెట్ సంవత్సరాలలో ప్రతి గిరిజన గ్రామంలోను కొండజొన్నకు మారుగా సంకరజొన్న, సంకర బజ్రా, ప్రత్తి, ఆముదం పైరులు వేస్తారని ఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి పత్రికా విలేకరులకు చెప్పారు.

సాగుకు భూగర్భ జలాల వినియోగించే గొట్టపుబావుల పథకం ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు.

—:o:—

## హిందీ ప్రచారక మండలి

హైదరాబాద్, ఏప్రిల్ 7 : ఆంధ్రప్రదేశ్ హిందీప్రచారక మండలికి శ్రీ బి. నాగేశ్వరరావు (తెనాలి) అధ్యక్షులుగా, శ్రీ టి. హనుమంతరెడ్డి (కడప) కార్యదర్శిగా ఆడ్‌హాక్ సంఘం ఏర్పాటయింది. ఒక్కొక్క జిల్లా నుండి ఒక్కొక్కరు చొప్పున 20 మంది సభ్యులు వున్నారు. జిల్లా హిందీ ప్రచారక మండలిలను సంఘం వారు తిరిగి ఏర్పాటు చేస్తారు.

—:o:—

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: మొన్న సాయంత్రం దక్షిణ ఢిల్లీలోని ఒఖ్లా పారిశ్రామిక ప్రాంతంలోని ఒక ఫ్యాక్టరీ ఆవరణలో ప్రదర్శనలు జరుపుతున్న 200 మందిని చెదరగొట్టడానికి కాపలాదారు కాల్పులు జరుపగా ఆరుగురు గాయపడ్డారు.

## జూనియర్ కళాశాలల స్థాపన: కొత్త విధానం

గుడివాడ, ఏప్రిల్ 7 : ప్రభుత్వ అర్థిక సహాయం లేకుండా కమిటీగాని, పురపాలక సంఘంగాని జూనియర్ కళాశాలను అయిదు సంవత్సరాలు నడుపుకొంటే ప్రభుత్వం అనుమతి యిస్తుంది. ప్రస్తుత అర్థిక పరిస్థితి దృష్ట్యా జూనియర్ కళాశాలలు చేపట్టే ప్రశ్నేలేదని విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు యిక్కడ నన్మాన సభలో స్పష్టం చేశారు. శాసన సభ్యులు శ్రీ కటారి సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయ సంఘం కోరిన కోర్కెలు సానుభూతితో పరిశీలించగలమన్నారు. శ్రీ ఎం. వి. ఎస్. బ్రహ్మానందం ప్రసంగించారు.

ఉపాధ్యాయ సంఘం తరపున శ్రీ చిట్టా కృష్ణమూర్తి వినతిపత్రం సమర్పించారు. (స్వ. వి)

—:o:—

## ఏలూరులో చైతన్యవాణి

ఏలూరు, ఏప్రిల్ 7 : కళ, సారస్వత, సాంస్కృతి భావాలను వెలికితీసి తద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేయాలనే ఆశయంతో చైతన్యవాణి అనే సంస్థ యిచ్చట ఏర్పాటయింది. స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. వి. కృష్ణయ్య సంస్థకు స్థాపకుడు. శ్రీ పి. వి. నరసింహారావు (అధ్యక్షులు), శ్రీ బండ్రమాడి సత్యనారాయణ (ఉపాధ్యక్షులు), శ్రీ సి. జి. పి. తిరుమలాచార్యులు (కార్యదర్శి), శ్రీ ఎం. రంగయ్య (సహాయ కార్యదర్శి), శ్రీ కె. వి. ఆర్. ఎస్. నరసింహారావు(కోశాధికారి) శ్రీ ఎం. ఎస్. వి. శర్మ ప్రభృతులు కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నికయారు. (స్వ.వి.)

—:o:—

## కృష్ణ కల్చరల్ అసోసియేషన్

గుంటూరు, ఏప్రిల్ 7 : ప్రముఖ చలనచిత్ర నిర్మాత శ్రీ డి. ఎల్. నారాయణ జూబిలీ ప్రజాదరణ పొందిన నటుడు కృష్ణ పేరుతో వెలసిన కృష్ణ కల్చరల్ అసోసియేషన్ ప్రారంభించారు.

డా. లతీఫు అధ్యక్షత వహించారు. శ్రీ తుర్లపాటి కుటుంబరావు మాట్లాడారు.

రోలత సంఘ అధ్యక్షులు శ్రీ ఎస్. పీరోజ్‌బాబు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు శ్రీభగవాన్, డా. కొమ్మూరి వేణుగోపాలరావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ వి. రాఘవేంద్ర సింగ్ సంయోజకుల్ధన్యతో సభ ముగిసింది. (స్వ.వి.)

## అవనిగడ్డ ఆసుపత్రిలో ఎక్స్‌రే ప్లాంటు

అవనిగడ్డ, ఏప్రిల్ 7 : ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ కోడాటి రాజమల్లు అవనిగడ్డలో కుటుంబ నియంత్రణ బ్లాక్‌కు ప్రారంభోత్సవం ఎక్స్‌రే భవనమునకు శంఖుస్థాపన చేశారు.

అవనిగడ్డ ఆసుపత్రి అభివృద్ధికి ఎక్స్‌రే ప్లాంటును ఇస్తామని మంత్రి చెప్పారు.

సభకు విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు అధ్యక్షత వహించారు. జిల్లా వైద్యశాఖాధికారి శ్రీ నాగేశ్వరరావు స్వాగతము చెప్పారు. సమితి అధ్యక్షులు శ్రీ మండలివెంకట స్వామి, శాసనసభ్యులు శ్రీ కాజ రామనాథం, శ్రీ అన్నపరెడ్డి సత్యనారాయణ మాట్లాడారు. డాక్టరు కృష్ణమూర్తి ఆసుపత్రి ప్రగతిని గురించి వివరించారు.

### కోడూరు

కోడూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో విస్తరణ బ్లాకుకు మంత్రి శ్రీ రాజమల్లు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ కాజ రామనాథం అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. సమితి ఉపాధ్యక్షులు శ్రీ కోట సేవ పెరుమాళ్లు వివిధ సమస్యలను గురించి మంత్రి గారికి నివేదించారు. విద్యాశాఖామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రజలు సహకారంగా తోడ్పడాలని కోరారు.

### నాగాయిలంక

నాగాయిలంకలో ఆసుపత్రి ఏర్పాటుకు 50 వేలు రూపాయలు విలువగల భవనము ఉచితంగా యిచ్చిన శ్రీ తలశిల కుటుంబయ్య దంపతులకు ఆరోగ్యశాఖా మంత్రి సన్మానించారు.

### హరిజన, హరిజన క్రైస్తవ సభ

అవనిగడ్డలో జరిగిన అవనిగడ్డ బ్లాక్ పరిధిన, హరిజన క్రైస్తవ సమావేశములో మంత్రులు శ్రీ కోడాటి రాజమల్లు, శ్రీమండలి వెంకట కృష్ణారావు, పాలగాని జలాసివర్గాల వారికి ప్రభుత్వము చేపట్టిన కార్యక్రమం వివరించారు. సభకు శాసన సభ్యులు శ్రీ కరుమూరి సుబ్బారావు అధ్యక్షులు వహించారు. అవనిగడ్డ బ్లాక్ హరిజన హరిజన క్రైస్తవ సంఘాధ్యక్షులు శ్రీ బిలగం పోలయ్య వందన సమర్పణ చేశారు.

## 1969 నాటి తుఫాన్ నిధుల విడుదల : జిల్లాపరిషత్తు విజ్ఞప్తి

తూర్పుగోదావరి

కాకినాడ, ఏప్రిల్ 7 : 1969 తుఫాను సహాయ కార్యక్రమాల క్రింద నిర్వహించిన పనులకు కాంట్రాక్టర్లకు చెల్లించవలసి ఉన్న రు 23 లక్షలను విడుదల చేయవలసిందిగా రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డికి తూర్పు గోదావరి జిల్లాపరిషత్ విజ్ఞప్తి చేసింది.

నిన్న ఇక్కడ శ్రీ ఎన్. బి. పి. బి. కె. సత్యనారాయణంపు అధ్యక్షతను జరిగిన పరిషత్ సమావేశంలో ఆర్థిక మంత్రిగ సన్మాన పత్రం సమర్పించారు. పరిషత్తుల నుంచి చేదాయాశాఖ తీసుకున్న పన్ను మరల నిర్వహణ బాధ్యతలను తిరిగి పరిషత్‌లకు బదలీచేయవలసిందనీ, తుని, ఉప్పాడ, కాకినాడ తీరం రోడ్లను కలపడం ద్వారా జాలరులకు తోడ్పడవలసిందని కోరారు.

శ్రీ కేమిళ్ల తిరుపతిరావు పరిషత్లకు సభ్యుడుగా ప్రమాణస్వీకారం చేశారు. శ్రీ పి. వి. కె. రావు మాట్లాడుతూ పేదవారికి ప్రాధాన్యత యిస్తూ మిగులు భూములను పంచాలన్నారు. శ్రీ ఎస్. ఆర్. వి. వి. కృష్ణంరాజు, శ్రీ పండు కృష్ణమూర్తి కూడా మాట్లాడారు. కలెక్టర్ శ్రీ పి. ఎస్. రామారావు మాట్లాడుతూ ప్రస్తుత సూచనల ప్రకారం ఈ ఏడాది ఆహార పరిస్థితి మెరుగు కాగలదన్నారు. సేకరణ కార్యక్రమములో పేద రైతులను యిబ్బంది పెట్టడంలేదని అన్నారు.

అర్థికమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి జవాబిస్తూ, వివిధ శాఖల అధికారులతో సంప్రదించి, నిగులను విడుదల చేయడానికి తోడ్పడగలని హామీ యిచ్చారు. అధికార వికేంద్రీకరణకు చేయగలిగిన మార్పులను గురించి ప్రభుత్వము పరిశీలిస్తున్నదన్నారు. ఆహారపదార్థాలు, ఎరువుల కేంద్ర ప్రభుత్వ పరిధిలోని విషయాలనీ, వ్యవసాయిక ప్రాంతములోని మన రాష్ట్రానికి న్యాయం జరిగేటట్లు చూడవలసినదిగా పార్లమెంటు సభ్యులను కోరగలమని చెప్పారు. (స్వ.వి.)

—:o:—

## చెరకురైతులకు చక్కెర మిల్లుల నుండి ఎరువుల సరఫరాకు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 7: చెరకుజత్తి దారులకు ఎరువులు సరిగా దొరకనందువల్ల చెరకుపంట విస్తీర్ణం రాష్ట్రంలో సగానికి పైగా తగ్గిపోయిందనీ, కనుక చెరకు ఉత్పత్తిదారులకు పంచదార మిల్లులద్వారా ఎరువులు తగినంత సరఫరా చేయాలనీ రాష్ట్ర చెరకు ఉత్పత్తిదారుల సంఘ కార్యదర్శి శ్రీ ఎం. భావనారావారి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్